నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 17 ఆగస్టు 2025 11 పేజీలు

### మూడు రంగుల జెండా సాక్షిగా...

## సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారు

- కాళేశ్వరంపై గోబెల్ ప్రచారం ఆపండి రేవంత్ రెడ్డి
- కాళేశ్వరం ప్రాజెక్టు భేషుగ్గా ఉంది..
- కేవలం మేడిగడ్డలో మూడు పిల్లర్లు మాత్రమే కుంగాయి
- 20 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు
- కాళేశ్వరం కింద ఉన్న గాయత్రి పంప్ హౌస్ దగ్గర జల కళ
- మాజీ ఎం.పీ. బోయినపల్లి వినోద్ కుమార్

సూర్య రామడుగు

2లో









### ఇందిరా మహిళ శక్తితో

## మహిళల ఆర్థిక అభివృద్ధి

- మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా రాణించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఇందిరా మహిళా కింద వేములవాడ రూరల్ మండలం బొల్లారంలో శ్రీ శివ రామ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు &విత్తనాలు దుకాణాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో (మిగతా 2లో)

### ప్రణాళిక ప్రకారం వ్యాపారం చేసుకుని

## ఆర్థికంగా వృద్ధి చెందాలి

- విజయలక్ష్మి గ్రామైక్య మహిళ సంఘం ద్వారా ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణం ఏర్పాటు.
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**సూర్య గంభీరావుపేట**

ఇందిరా మహిళాశక్తీ కింద గంభీరావుపేటలో విజయలక్ష్మి గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు & విత్తనాలు దుకాణాన్ని శని వారం ఉదయం మహిళా సంఘం బాధ్యులు ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రణాళిక ప్రకారం (మిగతా 2లో)

## దోపిడి దొంగల ముఠా పట్టివేత

- 12 తులాల బంగారం,కారు,నగదు స్వాధీనం
- జగిత్యాల డిఎస్పి రఘు చందర్



**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడిన దోపిడి దొంగలను పట్టుకున్నట్లు జగిత్యాల డిఎస్పి రఘుచందర్(మిగతా 2లో)

### భారీ వర్షాల నేపథ్యంలో

## ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

- అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి
- ఆస్తి నష్టం ప్రాణం నష్టం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించండి
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- ప్రమాదకర పరిస్థితులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9666234388కు సమాచారం ఇవ్వండి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్





**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా చేస్తూ నిత్యం ఫీల్డ్‌లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 24 గంటలూ అందుబాటులో ఉండేలాచూసుకోవాలన్నారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శనివారం పలు ప్రాంతాల్లో వరద ప్రభావిత పరిస్థితులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ (మిగతా 2లో)

### మూడు రంగుల జెండా సాక్షిగా...

# సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారు

**సూర్య రామడుగు**

పంద్రాగస్టు రోజున, మూడు రంగుల జెండా సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారని బీ.ఆర్.ఎస్. పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎం.పీ. బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.శనివారం కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని గాయత్రి పంపు హౌస్ ను వినోద్ కుమార్ సందర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన గాయత్రి పంపు హౌస్ జల కళతో నిండుగా ఉండటాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చూపించాలనే హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చినట్లు వినోద్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన లక్ష కోట్ల విలువైన పలు ప్రాజెక్టులన్నీ గోదావరిలో కొట్టుకుని పోయాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం పచ్చి అబద్ధం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు.కాళేశ్వరంపై గోబెల్ ప్రచారం ఆపాలని, అబద్దాలు ఒకటికి వందసార్లు మాట్లాడితే అది నిజం అవదన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రహించాలని వినోద్ కుమార్ సూచించారు.



కాళేశ్వరం ప్రధాన ప్రాజెక్టు భేషుగ్గా ఉంది...

కేవలం మేడిగడ్డలో మూడు పిల్లర్లు మాత్రమే కుంగాయి. రూ. 80 వేల కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగడం వల్ల దాదాపు రూ. 300 కోట్లకు మించి నష్టం జరగలేదు. ఆ పిల్లర్లను రిపేర్ చేస్తే సరిపోతుంది. కానీ 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపేర్స్ చేయించకుండా ఏం చేస్తున్నట్లు అని వినోద్ కుమార్ సూటిగా ప్రశ్నించారు.వర్షాలతో కాళేశ్వరం ప్రధాన ప్రాజెక్టు కింద ఉన్న మిడ్ మానేరు, లోయర్ మానేరు, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ ప్రాజెక్టులకు నిలు నింపుతే నిండుగా జల కళతో ఉంటాయి.. చూడండి అని వినోద్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. వాస్తవాలు చూపించాలనే నేను గాయత్రి పంపు హౌస్ కు వచ్చానని, రాజకీయాలు చేసుకుందాం, విమర్శలు గుప్పించుకుందాం. కానీ కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇంత పచ్చి అబద్దాలు ఆడటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మాత్రం తగదు అని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.కాళేశ్వరం కింద ఉన్న ప్రాజెక్టులు వర్షానికి నిండితే మీ ప్రభుత్వమే, మీ ఇంజనీర్లే గత మూడు రోజులుగా కష్టపడి ఈ ప్రాజెక్టు నీటిని మిడ్ మానేరు, లోయర్ మానేరు ప్రాజెక్టులలో నింపుతున్నారని, వచ్చే వర్షా కాలం, యాసంగిలో ఈ నీళ్ళే పంటలకు కీలకం అవుతాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు. కాళేశ్వరం కింద ఉన్న ప్రాజెక్టులలో ఉన్న నీళ్ల వల్లే పంటలు భారీగా పండాయని, ఈ వాస్తవం సీఎం మర్చిపోయి కాళేశ్వరం నీళ్లు లేకున్నా పంటలు పండాయని చెప్పడం సరి కాదని వినోద్ కుమార్ వివరిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్, మాజీ శాసన మండలి సభ్యులు నారదాసు లక్ష్మణరావు, పీఏసీఎస్ చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

**(మొదటి పేజి తరువాయి)**

ప్రత్యక్షంగా పరిశీలించారు. జగిత్యాల రూరల్ మండలం అనంతారం లో లెవెల్ వంతెన, రాయపట్నం వంతెన, ధర్మపురి గోదావరి పరివాహక ప్రాంతం, నేరెళ్లలో లోలెవన్ వంతెన, అలాగే సారంగాపూర్ మండలం రెచపల్లి ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రమాదకరంగా ఉండే నాలాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.భారీ వర్షాల వల్ల జిల్లాలో మనుషులకు గాని పశువులకు గానీ ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ మేరకు అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెడ్ క్వార్టర్ ప్రాంతాలను వదిలిపెట్టి వెళ్లకూడదని, అప్రమత్తంగా లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలు, హాస్టల్స్తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటే గుర్తించి వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. రోడ్లపై విరిగిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్ లో ఉండాలని కలెక్టర్ సూచించారు. జగిత్యాల కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ప్రమాదకర పరిస్థితి తలెత్తితే టోల్ ఫ్రీ నెంబర్ 9666234383 కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిమట్టం పెరుగుతున్న వాగులు, వంతెనలు, చెరువులు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు, రైతులు పశువుల కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలనీ, గోదావరి నదిలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా చూడాలని ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ ప్రవాహాలు వరదలు వస్తున్నందున ధర్మపురికి వచ్చే భక్తులు జాగ్రత్తగా స్నానాలు చేసి రావాలనీ, నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందున భక్తులు గోదావరిలోకి దిగి స్నానాలు చేయవద్దని సూచించారు. వర్షాలకు ఇండ్లు కూలితే అందులో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలించేందుకు తగిన ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు రైతులకు మత్స్యకారులకు ఎక్కడా ఎలాంటి అపాయము, ఇబ్బందులు ఎదురు కాకుండా అధికారులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ధర్మపురి మండల తహసిల్దార్ శ్రీనివాస్, ధర్మపురి సిఐ ఎస్ఐ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్**

గ్రామాల అభివృద్ధి ద్వారానే దేశం ప్రగతి సాధిస్తుందని, పల్లెల్లో ప్రజాస్వామ్యం బలపడితేనే దేశ ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు.డిసిసి కార్యాలయంలో జరిగిన రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ (RGPRS) జిల్లా సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. నాడు ప్రధానిగా ఉన్న రాజీవ్ గాంధీ మంచి ఆలోచనతో పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకువచ్చి గ్రామాల అభివృద్ధికి స్వయంపాలన కల్పించారని గుర్తు చేశారు. గ్రామస్థాయి నుంచే బలమైన నాయకత్వం తయారు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో RGPRS జిల్లా చైర్మన్ మడుపు మోహన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు కర్రసత్య ప్రసన్న రెడ్డి, గడ్డం శ్రీరాములు, బొమ్మ ఈశ్వర్ గౌడ్, బోనాల మురళీకృష్ణ, కంకణాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రణాళిక ప్రకారం వ్యాపారం చేసుకుని ఆర్థికంగా వృద్ధి చెందాలి

**(మొదటి పేజి తరువాయి)**

వ్యాపారం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, డీఆర్డీఓ శేషాద్రి, తహసిల్దార్ మారుతి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి,ఐకేపీ సీసీ లావణ్య మహిళా సంఘాల సభ్యులు, సిఏ లు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దోపిడి దొంగల ముఠా పట్టివేత

**(మొదటి పేజి తరువాయి)**

తెలిపారు.ఆయన వివరాల ప్రకారం ఇటీవల రాయికల్ పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న దొంగల ముఠాను రాయికల్ పట్టణంలోని లలితాంబ దేవాలయం పరిసర ప్రాంతాల్లో పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.కాగా ఇట్టి దొంగల ముఠాలో జగిత్యాల టిఆర్ నగర్ కు చెందిన వనం రాము,దాసరి రవి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వనం పాపయ్య, అలాగే బాన్సువాడ కు చెందిన జగన్నాథం కృష్ణ అనే వ్యక్తులు ముఠాగా ఏర్పడి జగిత్యాల, మల్యాల, రాయికల్, భూపాలపల్లి, భద్రాచలం ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతూ దాదాపు 30 కేసులలో నిందితులుగా ఉన్నారని, వీరిపై ఎప్పుడు నిఘా ఉంచడం జరుగుతుందనీ తెలిపారు.దీనిలో భాగంగానే నిదితుల పక్కా సమాచారం మేరకు జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, రాయికల్ ఎస్సై సుధీర్ కుమార్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం రాయికల్ పట్టణంలోని లలితాంబ దేవాలయం ప్రక్కనగల మామిడి తోటలో నిందితులను పట్టుకొని,వారి నుండి 12 లక్షల విలువ గల 12 తులాల బంగారం, 1.ఐ 20 కారు,15 వేల నగదు,3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి తెలిపారు.ఇట్టి దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్,ఎస్సై లు సుధీర్ రావు,సధాకర్,హెడ్ కానిస్టేబుల్ గంగాధర్,సుమన్ లను డీఎస్పీ రఘు చందర్ అభినందించారు

# ఇందిరా మహిళ శక్తితో మహిళల ఆర్థిక అభివృద్ధి

**(మొదటి పేజి తరువాయి)**

ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. మహిళలు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కూలిన ఇల్లు

**సూర్య ధర్మపురి:**



కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఇల్లు కూలిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పట్టణంలోని బోయవాడకు చెందిన సాయిని అనసూయ ఇంటి పక్కన డ్రైనేజీకై తవ్వి వదిలేయడంతో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కాలువలో నీరు చేరి ఇల్లు కూలిపోవడం జరిగిందని దీనికి కాంట్రాక్టర్ బాధ్యత వహించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. వీరిలో ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, అయ్యోరి రాజేష్, చుక్క రవి, ఇందారపు రామన్న తదితరులు ఉన్నారు.

# పోలీసుల కృషితో పోయిన మొబైల్ ఫోన్ రికవరీ

**సూర్య కరీంనగర్**



బొమ్మకల్ గ్రామానికి చెందిన బలుసుల వంశీ జనవరి 26న ఇరుకుల్ల గ్రామంలో తన మొబైల్ ఫోన్ పోగొట్టుకొని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు సీఐఆర్ టెక్నాలజీ సహాయంతో ఫోన్‌ను చత్తీస్‌గఢ్‌లో గుర్తించి రికవరీ చేశారు.శనివారం రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి ఆ ఫోన్‌ను యజమాని వంశీకి అందజేశారు. ఫోన్ ట్రేస్ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ నిరంజన్ రెడ్డి అభినందించారు.

## గట్టు పెరమాహనుమాన్ దేవాలయంలో

# శ్రావణమాస శోభ...

- శ్రావణమాస శనివారం సందర్భంగా ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం
- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అట ఈ ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీ గట్టు పెరుమన్ హనుమాన్ ఆలయంలో శనివారం రోజున శ్రావణమాస శోభ యానంగా మారింది. శ్రావణమాసం చివరి శనివారం కావడంతో వర్షమును కూడా లెక్కచేయకుండా వర్షంలోనే అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజూరి సద్గుణ చారి స్వామివారికి వేదమంత్రాలు పఠించగా స్వామివారిని చందుర్తి మండల కేంద్రంతో పాటు చుట్టు పక్క గ్రామాల వారు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా



ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన నాయకులు పులి సత్యం, బకెట్టి భాస్కర్, మొగులయ్య, షిరిడి మల్లేశం, దేవుడు మల్లేశం, పొన్నాల శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,డైరెక్టర్లు భాశెట్టి నాగరాజు, కత్తి శంకర్, మర్రి కృష్ణ, ఇందూరు మధు, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు గొట్టే ప్రభాకర్, చింత పంటి రామస్వామి, దారం రామచంద్రం, మరి రాజు, మెంగాని రవి, ఆవిరనేని శ్రీనివాస్ రావు, మోతె బాబు, పొంచెట్టి మహేష్, వివిధ పార్టీల నాయకులు చందుర్తి మల్యాల రామన్నపేట గ్రామాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## పెయింటర్లకు అవగాహన సదస్సు

**సూర్య ,ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో సిరి ట్రేడర్స్ యజమాని ఆది లక్ష్మణ్ ఆధ్వర్యంలో జెఎస్‌డబ్ల్యూ పెయింట్స్ వారిచే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటర్స్‌కు స్థానిక దత్త సాయి గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జె ఎస్ డబ్ల్యూ పెయింట్స్ ప్రతినిధి ప్రణీత్ మాట్లాడుతూ పెయింటర్లకు మరియు కాంట్రాక్టర్లకు పెయింట్స్ వాడకంలో మెలుకువలను వివరించారు. కంపెనీ ద్వారా పెయింటర్లకు వచ్చే స్కీములను, వివిధ రకాల రంగుల నాణ్యతకు, మన్నిక, దీర్ఘ కాలికత కు సంబంధించిన విషయాలను గురించి చెప్పారు. వినియోగదారులతో రంగుల ఎంపిక, నాణ్యత వంటి విషయాలను ఎలా వివరించాలో తెలియచెప్పారు. జెఎస్డబ్ల్యు పెయింట్స్ ద్వారా నెల,త్రైమాసిక, వార్షిక పథకాల ను చెప్పారు. అనంతరం సిరి ట్రేడర్స్ ప్రొప్రైటర్ ఆది లక్ష్మణ్ మాట్లాడుతూ జెఎస్ డబ్ల్యూ పెయింట్స్ కంపెనీ పెయింటర్లకు మరియు కాంట్రాక్టర్లకు పాయింట్స్ రూపంలో మంచి బహుమతులను పొందే అవకాశం ఉందని, పెయింటర్ తనకు రోజువారి కూలీ ద్వారానే వచ్చే డబ్బులు కాకుండా ఈ పాయింట్స్ ను ఉపయోగించుకొని ఇంకా ఎక్కువ డబ్బులు పొందవచ్చునని ఈ అవకాశాన్ని అతి పెయింటర్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న పెయింటర్స్ ఈ పెయింట్స్ ను వినియోగించడంలో తమ అనుభవాలను వివరించారు. కార్యక్రమం అనంతరం పెయింటర్స్ కి గొడుగుల వితరణ చేశారు. కార్యక్రమంలో జె ఎస్ డబ్ల్యూ పెయింట్స్ కంపెనీ ప్రతినిధి ప్రణీత్, ముస్తాబాద్ జెఎస్డబ్ల్యూ డీలర్ ఆదిలక్ష్మి సురేష్ తాటకర్ల వేణు అనమేని నవీన్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల వ్యాప్తంగా శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఉట్లు పగులగొట్టే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు యువకులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా ధర్మారం లో శ్రీ కృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసి,బస్టాండ్ ఆవరణలో పాల ఉట్లు కొట్టే కార్యక్రమం భక్తజన సందోహం మధ్య జరిగింది. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గొల్ల బామ, రాధ వేశాలలో నృత్యాలు చేస్తూ పలువురిని ఆకట్టుకున్నారు. ఉట్టికొట్టి సంబురాలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు అసరి దేవరాజు, గంగుల ప్రశాంత్, అసరి రాజు,అసరి ఎల్లయ్య, గంగుల బాలకిషన్, జాప రాములు,కొమ్ము శేఖర్ యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సన్న చిన్న కారు రైతులకు యాంత్రీకరణ పథకం

- మండల వ్యవసాయ అధికారి

**సూర్య బోయినపల్లి**

మండలంలో వ్యవసాయ అధికారి ప్రణీత మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వము లు 60:40 వాటాల చొప్పున ఈ పథకమును అమలు చేస్తున్నారు. ఈ పథకం లో సుమారు 186 పనిముట్లు 15 లక్షల విలువైన బ్యాటరీ పంపులు, తైవాన్ పంపులు, ట్రాక్టర్ తో నడిచే పరికరాలు డిస్క్ హారో, నాగళ్ళు, రోటవేటర్లు, విత్తనాలు వేసే యంత్రం, పవర్ వీడర్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, గడ్డి చుట్టలు చుట్టే యంత్రం రాయితీ లో ఉన్నాయి. ఈ పథకం లో సన్న చిన్న కారు, మహిళా, ఎస్సీ ఎస్టీ రైతులకు 50% రాయితీ, మిగిలిన రైతులకు 40 % రాయితీ కలదు. ఈ పథకం క్రింద లబ్ది పొందాలనుకునే రైతులకు కనీసం 1 ఎకరం వ్యవసాయ భూమి ఉండాలి, మట్టి పరీక్ష పత్రం కలిగి ఉండాలి. ఈ పరికరాలు కావాలనుకునే రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్, ట్రాక్టర్ పరికరాల కొరకు ఆర్ సి పాస్పోర్ట్ సైజ్ ఫోటో తో కూడిన దరఖాస్తు ఫారం తో మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో ఈ నెల18 నుండి 25 లోపు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు ధరలలో లబ్ది దారులను మండల కమిటీ అనగా మండల వ్యవసాయ అధికారి, మండల అభివృద్ధి అధికారి, తహసీల్దార్ కలిసి విధి విధానాలను అనుసరించి ఎంపిక చేయడం జరుగుతుంది. ఏమైనా సందేహాలుంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని పత్రిక ముఖంగా వ్యవసాయ అధికారి ప్రణీత తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామం లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జోగాపూర్ గ్రామ యువకులు శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు చేసారు.అనంతరం గ్రామంలోని



బస్టాండ్ ఎదురుగా ప్రధాన చౌరస్తాలో ఉట్టి కొట్టే కార్యక్రమం లో యువకులు పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ మంజుల రమేష్

**సూర్య ఇల్లంతకుంట**

మండలంలో గత వారం నుండి కురుస్తున్న వర్షపు దాటికి తిప్పాపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బెజ్జంకి బాబు ఇల్లు పూర్తిగా కూలిపోయింది.ఈ విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ "బొల్లవేణి మంజుల రమేష్" కూలిపోయిన ఇంటి యజమాని బాబు దగ్గరికి వెళ్లి ఓదార్చారు. ఈ సంఘటనపై స్థానిక పంచాయతీ కార్యదర్శి తెలిపారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బాబుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ తో మాట్లాడి అన్ని విధాలుగా ఆదుకుంటామని, అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. రూ.ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి, దమ్మని లక్ష్మణ్, బోయిన రమేష్,బెజ్జంకి రమేష్,బెజ్జంకి తిరుపతి, దమ్మని బాబు, బెజ్జంకి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పాఠశాల నిర్వహకులు ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణల్లో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ మాట్లాడుతూ కృష్ణాష్టమి సందర్భంగా ఉట్ల పండుగ వేడుకను ప్రతి సంవత్సరం పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కనుమరుగౌతున్న మనదేశ సాంప్రదాయ, సంస్కృతులను నేటి తరం విద్యార్థులకు తెలియజేయడానికే ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాం డెంట్ ఎలిగేటి నరేష్, ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగానర్సయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న బీజేపీ నేత రెడ్డబోయిన గోపి

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి వివాహ వార్షికోత్సవం సందర్భంగా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ స్థానాచార్యులు వారికి ఆశీర్వచనం ఇచ్చారు. వారి వెంట సీనియర్ బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, రేగుల శ్రీకాంత్, నరేష్ తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

- ఇసుక పర్మిటెమో పెద్దపల్లి టు కామారెడ్డి
- గంభీరావుపేటలో అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేటలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీని శుక్రవారం రాత్రి పోలీసులు పట్టుకున్నా రు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం అందడంతో పోలీసులు ఆ లారీని పట్టుకున్నారు.పెద్దపల్లి టు కామారెడ్డి ప్రభుత్వ పర్మిట్ కలిగిన 35 టన్నుల ఇసుక లారీ గంభీరావుపేట మండల కేంద్రానికి మళ్లించడంతో గంభీరావుపేట పోలీసులు శుక్రవారం రాత్రి లారీని డ్రైవర్‌తో పాటు అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ అనుమతి పత్రాలు ఉన్నప్పటికీ ఇసుక లారీని గంభీరావుపేట మండల కేంద్రానికి తరలించటంలో మతలాబ్ ఏంటనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. పట్టుకున్న ఇసుక లారీ విషయం మైనింగ్ అధికారులకు సమాచారం ఇచ్చామని, గంభీరావుపేటకు ఎందుకు మళ్లించారనే విషయాన్ని మైనింగ్ అధికారులు తెల్పానున్నారని ఎస్సై రమాకాంత్ తెలిపారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

ఆదివారం 17 ఆగస్టు 2025 4


## అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి...

### - భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలి
### - జగిత్యాల జిల్లా కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు - జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య, సారంగాపూర్**

రానున్న మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శనివారం సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో గల ఊర చెరువు జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ గౌడ్‌తో కలిసి పరిశీలించారు. రాగల మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను సూచించారు. అలాగే జగిత్యాల జిల్లా కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదకర పరిస్థితులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9666623438కు సమాచారం అందించాలన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రమాద కరంగా ఉండే



నాలాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో మనుషులకు గాని, పశువులకు గానీ ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని తెలి పారు. ఈ మేరకు అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెడ్ క్వార్టర్ ప్రాంతాలను వదిలిపెట్టి వెళ్లకూడదని, అప్రమత్తంగా లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠ శాలలు, వసతి గృహాలు లతో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. ప్రమా దంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటే గుర్తించి వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. రోడ్లపై విరిగిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్‌లో ఉండాలన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజలు, రైతులు పశువుల కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, తహసిల్దార్ వహీదుద్దీన్, ఎంపీ డీవో చౌడారపు గంగాధర్, మండల రెవెన్యూ పరిశీలకులు వెంకటేశం ఉన్నారు.

## వివిధ శాఖల సమన్వయంతో... ప్రణాళికాబద్ధంగా...

### - వరద ప్రాంతాల ప్రజల రక్షణకు ప్రత్యేక చర్యలు - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య, జగిత్యాల**

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వివిధ శాఖ సమన్వయంతో ప్రణాళికబద్ధంగా వరద ప్రాంతా ప్రజల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలలో పరిస్థి తులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. మరోవైపు ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లాలోని ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులు గోదావరి నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, వాగులు, వంతెనలు ప్రధాన రహదారులను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ




మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము అని తెలిపారు.అలాగే వివిధ గ్రామాలకు అనుసంధా నంగా ఉన్న కల్వర్లు, బ్రిడ్జిలు నీటిమునిగే ప్రమా దం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదు అన్నా రు. వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్‌కు కాల్ చేయవచ్చు అన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు

**సూర్య, మెట్‌పల్లి**

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రాకూడదని ప్రమాదాలకు గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. ప్రజలకు పలు సూచనలు చేశారు.2 రోజుల పాటు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారని, అందువల్ల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని,పట్టణంతో పాటు పలు మండలాలు, గ్రామాల ప్రజలు వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి దాటవద్దని, శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండవద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స్‌ఫర్స్ తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు. అదే విధంగా రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికి వారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకో వాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు. ప్రభుత్వం సంబంధిత కార్యాలయాలలో అధికారులను అప్రమత్తం చేసిందని ఏదైనా అత్యవసరం అయితే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.



### మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


**సూర్య, మల్యాల**



మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన సంత లక్ష్మి శుక్రవారం ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో జారి పడి మృతి చెందగా విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, దారం ఆదిరెడ్డి, మ్యాక లక్ష్మణ్, సంత ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**




మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా భారత్ సురక్ష సమితి నాయకులు శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద వారికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ నాడు మాజీ ప్రధానమంత్రి దేశ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసి జన సంఘ్ నాయకుడిగా, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మూడు సార్లు ప్రధానమంత్రిగా సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, నారేందుల శ్రీనివాస్, ఎండీ శమియుద్దిన, సిరిపురం గంగారాం, గడసు భూమయ్య, కొత్తకొండ బాలయ్య, సంపత్ రావు, అమునగంటి రాజన్న, శిల గంగారాం, తునిక అంజన్న, సిరిపురం గంగారాం తదితులున్నారు.

### భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య, బీర్పూర్**



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీర్పూర్ ఎస్ఐ రాజు తెలిపారు. కడెం ప్రాజెక్టు నుండి శనివారం ఉదయం 16 గేట్ల నీటిని గోదావరి నదిలోకి విడుదల చేశారు అని తెలిపారు. మండల పరిధిలోని రంగాసాగర్, మంగెల, కమ్మునూర్, చిత్రవేణిగూడెం, రేకులపల్లి, చిన్నకొల్వై, ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించ రాదని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, వాగులు,వంకలు, నీటి ప్రవాహాన్ని చూసుకొని వెళ్ళాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు.

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా మ్యాదరి అశోక్

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన మ్యాదరి అశోక్ జగిత్యాల బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం అయ్యారు. గతంలో అశోక్ సతీమణి మ్యాదరి వనిత జగిత్యాల అర్బన్ మండల ఎంపీపీగా పనిచేసారు. రెండేళ్ల క్రితం అశోక్ తన అనుచరులతో కలిసి బీజేపీ పార్టీలో చేరి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేస్తూ పార్టీకి విధేయుడిగా ఉంటూ వస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన బీజేపీ అధిష్టానం ఆయనను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తనపై నమ్మకంతో జిల్లా పదవిలో నియమించి తన ఎన్నికకు సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రవీణ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ రావులకు మ్యాదరి అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. అశోక్ ఎన్నిక పట్ల ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

### వర్కింగ్ జర్నలిస్టులందరికీ

# ఇంటి స్థలాలు, ఇండ్లు ఇప్పిస్తా...

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**- ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని జిల్లా కలెక్టర్‌కు ఫోన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

శాసనసభ్యునిగా తన గెలుపును 90 శాతం మంది జర్నలిస్టులు కోరుకున్నారని, ఎన్నో ఏళుగా ఇంటి స్థలాలు, ఇండ్ల కోసం పోరాడుతున్న జర్నలిస్టుల సమస్యను పరిష్కరిస్తానని పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణా రావు స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లిలోని క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీడబ్ల్యుజేఎఫ్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎమ్మెల్యేను కలిసి పెద్దపల్లి పట్టణం, మండల పరిధిలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల జాబితాతో కూడుకున్న వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ప్రతినిధులు గత తొమ్మిదేళ్లుగా తాము ఇళ్ల స్థలాలు, ఇండ్ల కోసం పోరాటం చేస్తున్నామని, కానీ గత ప్రభుత్వం తమ సమస్యలను తీర్చలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తమకు ఆశలు కలిగాయని, ఈ విషయమై ఎమ్మెల్యే విజయరమణ రావుతో పాటు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు



ఇచ్చామని గుర్తు చేశారు. ఈ విషయమై సానుకూలంగా ఎమ్మెల్యే సూచనల మేరకు వర్కింగ్ జర్నలిస్టుల జాబితాను రూపొందించామని జర్నలిస్టులు వివరించారు. అలాగే ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కలెక్టరేట్ కు సమీపంలో గల సర్వే నంబర్ 129లో 5 గుంటల ప్రభుత్వ భూమిని ఇప్పించాలని కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల కోరుతున్న కోరికలు న్యాయమైనవని, గత ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వ స్థలాలను గుర్తించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని, సొంత ఇంటి స్థలం ఉన్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ వెంటనే జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఫోన్ చేసి జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు గాను పెద్దపల్లి పట్టణం, శివారులో ప్రభుత్వ భూములను త్వరగా గుర్తించాలని చెప్పారు. అలాగే ప్రైవేటు విద్యా సంస్థల్లో జర్నలిస్టులకు 50 శాతం రాయితీ ఇప్పించే విధంగా జర్నలిస్టులు ఇచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే విజయరమణా రావుకు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, నారాయణదాసు అశోక్, చింతకింది చంద్రమౌళి, పోగుల విజయ్ కుమార్, ఎండి గౌస్ పాషా, బాలసాని రాజయ్య, బాలసాని వెంకటేశం గౌడ్, కొండ లింగమూర్తి యాదవ్, వీరమల్ల విద్యా సాగర్, ఆకుల రమేష్, తిరుమల సురేష్, జర్నలిస్టులు జంగా సంపత్, కుమ్మరి ముఖేష్, చేగొండ రవికుమార్, కన్నూరి ఆంజనేయులు, ఎండి ఇబ్రహీం, కొత్తకొండ సతీష్, రావుల చంద్రమౌళి, బొల్లి సత్యనారాయణ, అడిచెర్ల రమేష్, మాజిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తగా వుండాలి ప్రైవేటు వద్దు ప్రభుత్వమే ముద్దు

**- ఇరికి మహేష్ జిల్లా ఉపాధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి**

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షల వల్ల వాతావరణంలో మార్పులు పరిస రాల అపరిశుభ్రత కారణంగా దోమలు, ఈగలు పెరిగి అనేక వైరస్ వ్యాధవ్యాధులు ప్రబలే అవకాశం ఉందని మహేష్ తెలిపారు. ప్రస్తు తం వర్షలు ఎక్కువగా ఉన్నందున సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉంది, ప్రజలు పరిశుభ్రత పాటించడం ఎంతైనా అవసరమని అలాగే జిల్లాలోని అన్ని మండలాల్లో వున్న పీహెచ్ సీ. అర్బన్ ప్రాధమిక కేంద్రలో 56 రకాల వ్యాధులను నిర్ధారణ చేయు రక్త పరీక్షలు చేయవచ్చుని, ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులకు సంబంధించిన పరీక్షలు, మందులు అందుబాటులో వున్నాయి. ప్రజలు అనారోగ్యం పాలైన పుడు ప్రైవేటు ఆసుపత్రిలకు వెళ్లి డబ్బు వృధా చేసుకోవద్దు అన్ని రాష్ట్రాల్లో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడు 10 లక్షల వరకు ఉచిత వైద్య తీసుకోవచ్చు కావున ప్రజలు తమకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ, ఆరోగ్య శ్రీ అందుబాటులో ఉన్న ఆసుపత్రిలో వైద్యు సేవాలు ఉపమోగిచుకోవాలీని, ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వెంటనే ఆరోగ్య కేంద్రాల్లో సంప్రదించి మెరుగైన వైద్య పొందాలని ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ తరపున విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లిలో కృష్ణాష్టమి సందర్భంగా చిన్న పిల్లలు కృష్ణుని వేషధారణలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్న పిల్లల సందడి అంతా ఇంత కాదు. ఇంట్లో చిన్న పిల్లలు ఉన్న వాళ్లు తమ బిడ్డలను కన్నయ్యలా అలంకరించి మురిసి పోయారు. ఈ సందర్భంగా మాటేటి శ్రీలత అశోక్ దంపతుల కుమారుడు మాటేటి రామ్ రాజ్‌ను కన్నయ్యలా అలంకరించారు.

## మంథనిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**- రాధాకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు**

**సూర్య మంథని**



ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధిగాంచిన మంథని పట్టణంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని శ్రీ రాధాకృష్ణ ఆలయం, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి, శ్రీ కోదండ రామాలయంలో వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు భక్తుల సందర్శనతో పండుగ వాతావరణం నెలకొంది. అలాగే పట్టణం లోని పాఠశాలల్లో చిన్నపిల్లలు రాధాకృష్ణుల వేషధారణలో కనువిందు కలిగించారు. శ్రీ కృష్ణుని గురించి అన్ని విషయాలు తెలుసుకోవడం వలన ఈ పండగ కళ మరింత పెరుగుతుంది. కృష్ణుడు తన అవతారంలో స్నేహితుడు, మార్గదర్శి, తత్వవేత్తగా భారత సంస్కృతిని, మన జీవితాలను అనేక రకాలుగా ప్రభావితం చేసారు. అల్లరి కృష్ణుడు, కొంటె కృష్ణుడు, వెన్న దొంగ, వెన్న గోపాలుడు పలు రకాల పేర్లతో శ్రీ కృష్ణుడిని మనం పిలుస్తూ, స్మరిస్తూ ఉంటాం. చెడును అంతమొందించి మంచిని పెంచేందుకు శ్రీకృష్ణుడు అవతరించాడు. తన అల్లరి చేష్టలతో విసుగు పుట్టించినా, ఆ చిలిపి కృష్ణుడంటే వయసులో ఉన్న ఆడపిల్లలకు, పెద్దవాళ్లుకు, చిన్నవాళ్లకు సైతం అందరికీ ఇష్టమైన దైవం. శ్రీ కృష్ణుడు జన్మించిన (అవతరించిన) రోజే "శ్రీ కృష్ణాష్టమి". ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, ఆయనకు ఇష్టమైన నైవేద్యాలు, పూజలు, అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సుభాష్ యూత్ నూతన నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామ సుభాష్ యూత్ కమిటీని శనివారం మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రన్ గౌడ్ ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా మల్యాల రామచంద్రన్ గౌడ్, అధ్యక్షుడిగా రేవల్లి శివ, ఉపాధ్యక్షుడిగా డొంకెన విజయ్, ప్రధాన కార్యదర్శులుగా పొన్నం రమేష్, కంజుల రాజ్ కుమార్, కోశాధికారిగా గజల్ శ్రీకాంత్, సహాయ కార్యదర్శిలుగా ఎండి అష్రఫ్,బొంగుని శివ,ప్రధాన సలహాదారులుగా గట్టు సతీష్ గౌడ్ రేవెల్లి శంకర్,అలాగే సభ్యులుగా గట్టు ఆకాష్, నల్లవెల్లి ఈశ్వర్, పొన్నం సిద్ధార్థ,తదితరులు ఏకగ్రీవంగా నియమితులయ్యారు.వీరికి సుభాష్ యూత్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని గ్రామాల్లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణతో అందరిని ఆకట్టుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉట్లు కొట్టి సంబరాలను జరుపుకున్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల జన్మదిన వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామ కృష్ణారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం సుల్తానాబాద్ పట్టణంలో బీజేపీ బీజేపీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్‌లు కలిసి గుజ్జుల రామకృష్ణారెడ్డిని గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కామని రాజేంద్ర ప్రసాద్,, కందునూరి కుమార్, తిరుపతి, సదయ్య తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పశువుల సంతల్లా మంథనిలో ప్రధాన కూడళ్ళు

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని ప్రధాన కూడళ్ళు పశువుల సంతల్ల ప్రతిరోజు దర్శనమిస్తున్నాయి. ఎప్పుడు రద్దీగా, నిత్యం భారీవాహనాలు,ప్రజలు రాకపోకలు సాగించే ప్రధాన కూడలలో తిష్టవేసిన పశువులు వాహనదారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయి. ఒకవైపు కోతులు, కుక్కలు, ఈ పశువులతో మంథని మున్సిపల్ ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారు. మున్సిపల్ అధికార యంత్రాంగం పట్టింపు లేకపోవడం, పశువుల యజమానులకు జరిమానాలు విధించకపోవడం, బందెల దొడ్డి లేకపోవడంతో నిర్లక్ష్యంగా యజమానులు పశువులను వదిలేస్తున్నారు. ఈ పశువుల సమస్య పలు పత్రికల్లో ఎన్నో కథనాలు వచ్చినా మున్సిపల్ అధికారులకు పట్టింపులేదనే విమర్శలు ఉన్నాయి. ఇకనైనా పాలనాధికారులు దీనిపై దృష్టి సారించి ఈ సమస్యను పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని పలువురు కోరుకుంటున్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల జన్మదిన వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను బిజెపి పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవలు అందించే విధంగా ఆ భగవంతుని ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు కాసగోని నిర్మల, మల్కోజు వెంకటేశ్వర్లు, చల్ల చంద్రమౌళి, కొక్కిస దేవేందర్ గౌడ్, రామగిరి మహేందర్, కూస రాజు,సల్పాల బాలకృష్ణ, చిరంజీవి, ముస్కు శివరామకృష్ణ, మంద రాంరెడ్డి,సకినపల్లి శంకరాచారి, ఏదునూరి వెంకన్న, గుడ్ల నరేష్, జంగ కిరణ్ రెడ్డి, క్యాతం వేణు,బొమ్మ కంటి ఆంజనేయులు, ఎడ్ల శ్రీనివాస్, నాగుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఇక పోరాటాలకు అధికారులు సిద్ధం

## - నేడు భూపాలపల్లి లో అధికారుల సంఘం సమావేశం - ప్రధాన ఎజెండా పి.ఆర్.పి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో అధికారులు ఇక పోరాటాలకు సిద్ధం అవుతున్నారు. ముఖ్యంగా వారి హక్కు అయిన పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్(పి.ఆర్.పి) చెల్లించకపోవడంపై అధికారులు భగ్గుమంటున్నారు. ఇప్పటికే గత నాలుగు రోజులుగా సింగరేణి వ్యాప్తంగా సుమారు 2500 అధికారులు నల్లబ్యాడ్జీలతో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(సిఎంఓఏఐ) అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి అధికారులకు వినతిపత్రం అందచేసిన ఫలితం శూన్యం. దీనితో మొదట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు. సింగరేణి వ్యాప్తంగా సుమారు 2500 మంది అధికారులు పనిచేస్తున్నారు. 2022-23వ ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ.90 కోట్లు, 2023-24 వ ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ.100 కోట్లు చెల్లించవలసి ఉంది. 2022-23వ ఆర్థిక సంవత్సరానికి ఇంకా లాభాలు ప్రకటించకపోవడంతో పి.ఆర్.పి ఎంత ఉందో తెలియదు. ఈ క్రమంలో పి.ఆర్.పి తో పాటు పెండింగ్ తో పాటు 2023-24 ఆర్థిక సంవత్సరం బకాయిలు, 2007 నుంచి 2014 వరకు పి ఆర్ సి బకాయిలు వెంటనే చెల్లించాలని, పారదర్శక బదిలీ పాలసీ అమలు చేయాలని, కోలిండియాలోని పదోన్నతి పాలసీని




సింగరేణిలోనూ అమలు చేయాలని, క్షేత్రస్థాయి అధికారులకు సౌకర్యాలు ఆధునీకరించాలని, ఆస్పత్రి సౌకర్యాలు ఆధునీకరించి, రిటైర్డ్ అధికారులకు మెడికల్ కార్డు అందించాలని, ఉచిత విద్యుత్, ఐఐటీ ఫీజ్ రీయింబర్స్మెంట్ చేయాలని, తదితర డిమాండ్ లను నెరవేర్చాలని నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.

### - నేడు భూపాలపల్లి లో అధికారుల సంఘం ప్రత్యేక సమావేశం:-

సింగరేణి వ్యాప్తంగా సిఎంఓఏ అధికారుల సంఘం సమావేశం ఆదివారం భూపాలపల్లి లో నిర్వహిస్తున్నారు. భూపాలపల్లి అధ్యక్షుడు ఏండి. నజీర్, ప్రధాన కార్యదర్శి కె.రమేష్ ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి సింగరేణి వ్యాప్తంగా పనిచేసే అధికారులందరూ హాజరు అవుతున్నారు. ముఖ్యంగా పి.ఆర్.పి చెల్లించడం జాప్యంపై టూల్ డౌన్, ఒక్క రోజు సమ్మె, వంటావార్పు కార్యక్రమాలపై తీర్మానం చేసే అవకాశాలు ఉన్నాయి.

### - యాజమాన్యం కౌంటర్ ఎందుకు ఇవ్వడం లేదు...?

ప్రతి విషయంలో అంటే.... సింగరేణి కార్మికులు సమ్మె చేస్తే... సింగరేణి యూనియన్లు ఎలాంటి ఆరోపణలు చేస్తే... సింగరేణి పై తప్పుడు ఆరోపణలు చేస్తే...స్పందించే యాజమాన్యం వాటికి కౌంటర్ ఇచ్చే యజమాన్యం... పి.ఆర్.పి పై అధికారులు నిరసనలు ప్రారంభించిన యాజమాన్యం నుంచి కౌంటర్ ఎందుకు రావడం లేదని అధికారులు లో లోపల మదన పడుతు న్నారు... యాజమాన్యం మా డబ్బులు మాకు ఇవ్వడానికి... ఎందుకు జాప్యం చేస్తుందో? అర్థం కావడం లేదు. దీనిపై యాజమాన్యం స్పందించి ఒక కౌంటర్ ఇస్తే బాగుంటుందని అధికారులు అభిప్రాయపడుతు న్నారు. అసలు డబ్బులు మాయి మా 'చేతి'కి ఇవ్వడానికి అడ్డుపడుతున్నది ఎవరు! ఆ డబ్బులు వస్తాయా లేదా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నప్పుడు యాజమాన్యం భరోసా కల్పించాలనే వాదన తీవ్రంగా వినబడుతుంది. ఇదే కార్మికుల హక్కు అయ్యి...వారు పోరాటం చేస్తే యాజమాన్యం కౌంటర్ ఇవ్వడం, చర్చలకు పిలవడం వంటి కార్యక్రమాలు చేస్తుంది. అధికారులు అంటే మా "చేతి"లో మనుషులని యాజమాన్యం భావిస్తుందా! అందుకే వారు నిరసనలు చేసిన యాజమాన్యం అధికారులను లైట్ గా తీసుకుంటుందనే వాదన తీవ్రంగా వినిపిస్తుంది.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వల్భా పూర్ గ్రామంలో ఎట్టపు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలో మల్కాజ్ గిరి ఎంపి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉట్టి కొట్టే సంబరాలు అంబరాన్ని అంటగా, చిన్నపిల్లలు శ్రీకృష్ణుని వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ మన భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవని, అటువంటి సంప్రదాయ పండుగలలో కృష్ణాష్టమి ఒకటని అన్నారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు తెలియజేయడానికి ఇటువంటి కార్యక్రమాలు చేస్తుండడం గొప్ప విషయం అని అన్నారు. అనంతరం ఉట్టి కొట్టి గెలిచిన వారికి రూ. 3016 ల ప్రైజ్ మనీ ని ఎంపి ఈటల చేతుల మీదుగా విజేతలకు అందజేశారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**సూర్య, హుజురాబాద్**



మనస్థాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన హుజురాబాద్ పట్టణానికి చెందిన పంజాల కృష్ణ (36) అనే యువకుడు చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈనెల 3వ తేదిన పట్టణానికి చెందిన పంజాల కృష్ణ అనే యువకుడు తనకు వనం హరీష్ 25 లక్షల రూపాయలు ఇవ్వాలని, వడ్డీ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో మనస్తాపానికి గురై హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న బంధువులు వెంటనే అతడిని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో జమ్మికుంట, హన్మకొండ లలోని ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స పొందినప్పటికి పరిస్థితి మెరుగు కాకపోవడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా మృతుని భార్య హర్షిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పి.ఆర్.పి చెల్లింపు పై అధికారుల నిరసన బాట

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో 6వ రోజు పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్(పి.ఆర్.పి) పై కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా-అధికారుల సంఘం(సిఎంఓఏఐ) నాయ కులు, సభ్యులు నిరసనలు వెల్లడించారు. సంస్థ వ్యాప్తంగా అధికారుల ఒదరూ నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసనలు వెల్లడించారు. ఈ నిరసన కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, పెద్ది నరసింహులు, పొనుగోటి శ్రీనివాస్, రాజీవ్, రాజగోపాల్, దీటి చంద్రమౌళి, చిలుక శ్రీనివాస్, మత్సగిరి నరేందర్, చిట్టా వెంకటరమణ శర్మ, మల్లేష్, బి.నరేష్, వెంకటేశ్వర రెడ్డి, రమేష్, ఆర్జీ-2 డివిజన్ లో అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు, జీఎం బండి వెంకటయ్య, ఎస్ఓటు జీఎం రాముడు, పర్సనల్ డీజీఎం అరవింద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, సివిల్ డీజీఎం ధనుంజయ, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, మేనేజర్ భరత్ కుమార్, ఐటీ మేనేజర్ అశ్విని, ఆర్జీ-1 డివిజన్ లో క్వాలిటీ జీఎం డి.బైద్య, అధికారులు చిలుక శ్రీనివాస్, ముప్పిడి రవీందర్ రెడ్డి, గుర్రం హనుమంతరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసి పుష్పగుచ్ఛం అందించిన సింగిల్ విండో చైర్మన్లు

**సూర్య, బోయినపల్లి ..**

సింగిల్ విండో పాలక వర్గాల పదవీకాలం పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం సింగిల్ విండో చైర్మన్ ల ఫోరం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, కొరెం సొసైటీ చైర్మన్ టీపి రెడ్డి కిషన్ రెడ్డి, బోయినపల్లి సొసైటీ చైర్మన్ జోగినపల్లి వెంకట రామారావు లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను క్యాంప్ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వారి వెంట డైరెక్టర్లు అనుపట్ల తిరుపతిరెడ్డి, ఎర్రగడ్డం స్వామి రెడ్డి,డబ్బు రాధా వెంకటరెడ్డి,లక్ష్మారెడ్డి, కిష్టారెడ్డి, రవి ఉన్నారు.



## నిధులు మంజూరు చేయించిన ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు

**సూర్య, వీణవంక**




వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామానికి చెందిన(సిడిపి) 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సైడ్ కాలువ నిర్మాణం కోసం ప్రొసీడింగు రావడం జరిగింది. ఆ పని చేసిన గ్రామస్తుడు కల్లెపు సదశివా రెడ్డి పనిని సకాలంలో పూర్తి చేసి బిల్ కోసం వివిధ పార్టీల నాయకులు వద్దకు వెళ్లగా వారు స్పందించ లేదు. కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ని కలిసి ఈ విషయాన్ని మామిడా లపల్లి కాంగ్రెస్ నాయకులు కంకణాల జగదీశ్వర్ రెడ్డి ద్వారా వివరించగా దానికి ఆయన సానుకూలంగా స్పందించి పార్టీ లకు అతీతంగా సదశివా రెడ్డి కి ఈనెల 13న రూ. 4,82,881 నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరు చేయించిన ప్రణవ్ బాబును శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, బావు రాకేష్ పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా బండి సంజయ్ నివాళులు

**సూర్య, కరీంనగర్**



మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్థానిక ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



## పూలే జాతీయ అవార్డుకు ఎన్నికైన హిందీ పండిట్ కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనిచేస్తూ మహాత్మ జ్యోతిబా పూలే నేషనల్ అవార్డుకు ఎన్నికైన హిందీ పండిట్ మల్లారపు శంకర్ ని కలవచర్ల గ్రామ పుర ప్రముఖులు చేనేత కండువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. విద్యా బోధన చేస్తూనే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కమిషనర్ గా అందిస్తున్న సేవలను గుర్తించి అవార్డుకు ఎన్నికైన శంకర్ తమ గ్రామ పాఠశాలలో పని చేస్తున్నందుకు అభినందిస్తూ, సన్మానించినట్లు తెలిపారు. మునుముందు వారి సేవలను గ్రామంలోని విద్యార్థులను, వారి శిక్షణలో మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని ఆశిస్తూ, వారు మరిన్ని అవార్డులతో గౌరవం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిపాక సారయ్య, మాజీ సర్పంచులు బూర్గు శంకర్ గౌడ్, దేవ రామస్వామి, మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్, మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, నాయకులు చొప్పరి రాజయ్య, బూస బాపన్న, మేకల మారుతి, రొడ్డ సంపత్, అనవేని మొగిలి, తాటి రవీందర్ గౌడ్, పింగిలి సుధాకర్, పాఠశాల ప్రధానాచార్యులు దేవల్ల వనజ, చంద్రశేఖర్ రెడ్డి, తోటి ఉపాధ్యాయులు గుండేటి సత్యనారాయణ, కుంట వెంకటేశం, సత్యవతి, వేణుగోపాల్, దేవేందర్, ఆకుల శ్రీనివాస్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ...

**సూర్య, వీర్లపల్లి**



వీర్లపల్లి మండల కేంద్రంలోని అడవి పదిర గ్రామంలో బైరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి తల్లి గత ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఆసరాగా 50 కేజీల బియ్యం4000 అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర్లపల్లి మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సకినాల అంజయ్య, ఉత్తమ్ అంజయ్య ,కడర్ల నరేందర్, సుతారి అంజయ్య తనుగుల ముత్తయ్య బైరె సాయి ,భూక్య రవి నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

## - భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలి
## - ఆస్తి నష్టం, ప్రాణం నష్టం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించండి
## - ప్రమాదకర పరిస్థితులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 966623438కు సమాచారం ఇవ్వండి
## - జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య ధర్మపురి**

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మండలంలోని పలు వరద ప్రభావిత ప్రాంతాలను ఆయన పరిశీలించారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా చేస్తూ నిత్యం ఫీల్డ్ లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 24 గంటలూ అందుబాటులో ఉండేలా అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. మండలంలోని రాయపట్నం వంతెన, ధర్మపురి గోదావరి పరివాహక ప్రాంతం, నేరెళ్లలో లో లెవన్ వంతెన, ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రమాదకరంగా ఉండే నాలాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో మనుషులకు గాని పశువులకు గానీ ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ మేరకు అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెడ్ క్వార్టర్ ప్రాంతాలను వదిలిపెట్టి వెళ్లకూడదని, అప్రమత్తంగా లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలు, హాస్టల్స్తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించా



లని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటే గుర్తించి వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. రోడ్లపై విరిగిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్ లో ఉండాలని కలెక్టర్ సూచించారు. జగిత్యాల కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ప్రమాదకర పరిస్థితి తలెత్తితే టోల్ ఫ్రీ నెంబర్ 966623438 కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కంట్రోల్ రూమ్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిమట్టం పెరుగుతున్న వాగులు-వంతెనలు, చెరువులు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని నిన్నటి అర్ధరాత్రి నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున చుట్టుపక్కల ప్రాంతాల వారు, గ్రామాల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు, రైతులు పశువుల కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. గోదావరి నదిలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా చూడాలని ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ ప్రవాహాలు వరదలు వస్తున్నందున ధర్మపురికి వచ్చే భక్తులు జాగ్రత్తగా స్నానాలు చేసి రావాలనీ, నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందున భక్తులు గోదావరిలోకి దిగి స్నానాలు చేయవద్దని సూచించారు. వర్షాలకు ఇండ్లు కూలితే అందులో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలించేందుకు తగిన ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు రైతులకు మత్స్యకారులకు ఎక్కడా ఎలాంటి అపాయము, ఇబ్బందులు ఎదురు కాకుండా అధికారులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ధర్మపురి మండల తహసిల్దార్ శ్రీనివాస్, ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్ఐ ఉదయ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మన గణపతి మట్టి గణపతే

**- డాక్టర్ రఘురామన్**

**సూర్య కరీంనగర్ టౌన్**




హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "మన గణపతి మట్టి గణపతే" అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్‌ను సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ రఘురామన్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘురామన్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసినటువంటి విగ్రహాలను నెలకొల్పి వాటిని నిమర్జనం చేసినప్పుడు జరిగేటువంటి కాలుష్యాన్ని అరికట్టడానికి మనమందరం కూడా కృషి చేయాలి అని, అందుకోసం మనమందరం కూడా మట్టితో తయారు చేసిన విగ్రహాలని పూజించాలని కొనియాడారు. సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ మాట్లాడుతూ పెద్దపెద్ద గణేష్ మండపాలలో కూడా మట్టితో తయారు చేసినటువంటి విగ్రహాలను నెలకొల్పి పర్యావరణానికి తోడ్పాటు అందించాలని తెలిపారు. అలాగే మా సంస్థ పక్షాన వినాయక చవితి పండుగ రోజు 200 మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని దీనిని భక్తులు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘురామన్, సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ , ట్రెజరీ తౌడుపునూరి తిరుపతి, సభ్యులు హిమాసాయి, నయన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా అవార్డు అందుకున్న గొట్టం ధరణీధర్

**సూర్య కరీంనగర్**



జగిత్యాల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ గొట్టం ధరణీధర్ రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న ఆయనకు తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర శాఖ అభినందనలు తెలిపింది.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల కరీంనగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడమైనది. ఈ సందర్భంలో విద్యార్థులు శ్రీకృష్ణుడి వేష ధారణలో, గోపికల వేషధారణలో అల రించి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి, స్కూల్ కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి పాల్గొని విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. ఆ తర్వాత ఉట్టి కొట్టి సందడిగా కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనా రాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి, ఆచార్యులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఉత్తమ సేవా పతకం అందుకున్న టాస్క్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ ఎడ్ల విజయ సాగర్

**సూర్య కరీంనగర్**



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ఐటి, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా టాస్క్ ఫోర్స్ కరీంనగర్ హెడ్ కానిస్టేబుల్ ఎడ్ల విజయ సాగర్ పోలీసు "ఉత్తమ సేవా పతకం" అందుకున్నారు. ఈ పురస్కారం తన సేవలను మరింత నిబద్ధతతో కొనసాగించేందుకు ప్రేరణనిచ్చిందని ఎడ్ల విజయ సాగర్ తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**- పాల్గొన్న సుడా చైర్మన్**

**సూర్య కరీంనగర్**



కళాభారతి ఆడిటోరియంలో సకల కళ సాంస్కృతిక సంఘం, ప్రవీణ్ సల్వాజి మ్యూజికల్ గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారుల కృష్ణుడు, గొల్లభామల వేషధారణ పోటీలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. న్యాయనిర్ణేతగా బ్లూ మెన్ రామకృష్ణ తొమ్మిది మంది విజేతలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో రామ్ రెడ్డి, ప్రవీణ్ సల్వాజి, డాక్టర్ విష్ణు దాసు గోపాలరావు, బుర్ర నటరాజు, రామకృష్ణ, తిప్పబత్తిని రవి, పంజాల శ్రీధర్ గౌడ్, సల్వాజి సంధ్య, పొన్నాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎంపి పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మారముల్ల కొమురయ్య తండ్రి చంద్రయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మల్కాజ్ గిరి ఎంపి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ మృతుడి ఇంటికి శనివారం వెళ్లి పరామర్శించి వారి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతి చెందిన చంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎంపి వెంట నాయకులు మాడ గౌతం రెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, పెద్ది మల్లారెడ్డి, దొమ్మేటి రాయమల్లు, బుర్ర కుమార్, విజేందర్, మతిన్, అఖిల్, కొలిపాక కొమురయ్య, జున్నుతుల లింగారెడ్డి, జున్నుతుల రాజిరెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు వున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ముత్యాల జగన్ రెడ్డి

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలోని గన్నేరువరం, ఖాసీంపేట్ గ్రామాలలో స్వర్గస్తులయినటువంటి పబ్బతి చంద్రయ్య, మీసం రాజేల్లయ్య, కంసాని రాజవ్వ అలాగే బత్తుల సాగర్, నగునూరి లచ్చుమ్మ కుటుంబాలను మానకొండూరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి పరామర్శించినారు. అనంతరం వారి MJR యువ ఫౌండేషన్ తరపున ఒక్కొక్క కుటుంబానికి 25kg బియ్యం,5లీ నూనె ఇవ్వడం జరిగింది, వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. వారి వెంట మాజీ బిజెపి మండల అధ్యక్షులు నగునూరి శంకర్, మునిగంటి సత్తయ్య, గడ్డం సుమిత్ రెడ్డి, తాళ్లపల్లి పర్శరాము గౌడ్, బుర్ర శ్రీనివాస్, వీరగోని వెంకటేష్, బామండ్ల రాజు, నందికొండ సురేందర్ రెడ్డి, గుంటి అంజి, సుమన్, బామండ్ల వంశీ పాల్గొన్నారు.

## దుర్గ భవానీ అమ్మ వారి ఆలయంలో వెలిచాల రాజేందర్ రావు దంపతుల ప్రత్యేక పూజలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ మండలం నగునూరు గ్రామంలో ఉన్న దుర్గ భవానీ అమ్మ వారి ఆలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు రేఖ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శివ లింగానికి అభిషేకం చేయించారు. రాజేందర్ రావు రేఖ దంపతుల పేర్లు గోత్ర నామాలపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్ష కిరణ్ మై మల్లేశం, మూల రవీందర్ రెడ్డి, ఆకుల ఉదయ్, బట్టు వరప్రసాద్, గుమ్మడి రాజకుమార్, కొలగాని అనిల్, గండి శ్యామ్, అనంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎరువుల కర్మాగారాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

## - తెలంగాణ రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని సీఈవో అలోక్ సింఘాల్ కు వినతి

## - వరుసగా సాంకేతిక అవరోధాలు రావడం పై ఆగ్రహం - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడి రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సీఎల్) లో వరుసగా సాంకేతిక అవరోధాలు ఏర్పడుతుండడంతో శుక్రవారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆ ఎరువుల కర్మాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నిత్యం ఆర్ఎఫ్సీఎల్లో అమోనియా పైపులైన్లో లీకేజీ కారణంగా ఉత్పత్తి నిలిచిపోతుండడం ఆందోళనను కలిగిస్తు ందని అన్నారు. మూతపడిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని(ఎఫ్.సి.ఐ) నేషనల్ ఫెర్టిలైజర్స్, ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఎఫ్సీఐ, డెన్మార్క్కు చెందిన హల్దర్ టాప్స్ భాగస్వామ్యంతో ఆర్ఎఫ్సీఎల్ గా పునరుద్ధరించినప్పటినుండి తరచూ సాంకేతిక లోపాలు ఏర్పడుతుండడం చూస్తుంటే రామగుండం నియోజకవర్గ ప్రజలు భయం గుప్పెట్లో జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మాణ సమయంలో నాసిరకం పైప్ లైన్లు వేయడం ద్వారానే తరచు యూరియా ఉత్పత్తి ఆగిపోతుందని, నాణ్యత, భద్రత విషయంలో ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకోవాలని రాజ్ ఠాకూర్ సూచించారు. 50 శాతం యూరియా తెలంగాణ రాష్ట్రానికి కేటాయిస్తామని ఆర్ఎఫ్సీఎల్ నిర్మాణ సమయంలో హామీ ఇవ్వడం జరిగింది, కానీ ఇప్పటికీ ఆ హామీని అమలు చేయకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు మాసంలో ఇవ్వాల్సిన 65 వేల టన్నుల యూరియాకు గాను 20 వేల టన్నులు మాత్రమే ఇచ్చారని, ఇప్పుడు మళ్లీ కర్మాగారం షట్ డౌన్ కావడంతో యూరియా కొరత ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. జీరో లెవెల్ డిశ్చర్జ్ ప్లాంట్ విషయంలో అధికారులు ఎందుకు నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నారు అర్థం కావడంలేదని, వారికి రావలసిన మామూళ్ళు రాక టెండర్ వచ్చిన వారికి పనులు కేటాయించడం లేదా అని ప్రశ్నించారు. వాస్తవంగా ఉత్పత్తి ప్రారంభించడానికి ముందే జీరో లెవెల్ డిశ్చర్జ్ ప్లాంట్ ఏర్పాటు చేయాల్సి ఉందని, ఇప్పటికే కాలుష్యంతో రామగుండం నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఆర్ఎఫ్సీఎల్ ప్రభావిత గ్రామమైన వీర్లపల్లి గ్రామాన్ని ఆర్అండ్ఆర్ కింద ఇతర ప్రాంతానికి తరలించి వారిని ఆదుకోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ డిమాండ్ చేశారు. ఆర్ఎఫ్సీఎల్ కర్మాగారాన్ని ప్రజల నివాసాలకు దగ్గరగా ఉందని, సాంకేతిక లోపల వరుసగా ఏర్పడుతుండడంతో ఏదైనా జరగరాని భారీ ప్రమాదం జరిగితే అణు బాంబులు పేలితే ఎటువంటి పరిణామాలు ఉంటాయో ఆ పరిణామాలను రామగుండం ప్రజలు ఎదుర్కోవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. భద్రత విషయంలో వెంటనే కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల నుండి పెద్ద ఎత్తున ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని, ఆర్ఎఫ్సీఎల్ అధికారులను ఆయన హెచ్చరించారు. అనంతరం రామగుండంకు వచ్చిన ఆర్ఎఫ్సీఎల్ సీఈవో అలోక్ సింఘాల్ ను ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కలిసి సమస్యలను వివరించి వెంటనే వాటిని పరిష్కరించాలని కోరుతూ, తెలంగాణ రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని వినతి పత్రం అందజేశారు.

# రైతు ప్రయోజనాలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట

## - ఎరువుల దుకాణం ప్రారంభంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య చందుర్తి.**



తెలంగాణ రాష్ట్రంలో రైతు ప్రయోజనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వము పెద్దపీట వేసిందని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని శ్రీ తులసి గ్రామైక్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎరువుల దుకాణాన్ని వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అది శ్రీనివాస్ మాటాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు రైతుల సంక్షేమంలో భాగంగా రైతు రుణమాఫీ, రైతులకు ఇబ్బంది కలగకుండా రైతు సహకార సంఘాల ద్వారానే కాకుండా ఐకెపి ల ద్వారా కూడా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువులను పంపిణీ చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాన్ కు బాత్ కార్యక్రమం లో వ ఎకరానికి ఒక బస్తా యూరియా వాడాలన్న నేపథ్యంలో దాని కంటే తక్కువ తెలంగాణ రాష్ట్రానికి యూరియా కేంద్ర ప్రభుత్వం పంపిస్తుందని అయినా రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఈ సందర్భంగా అన్నారు. గత ప్రభుత్వము రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లయితే మరో రెండు లక్షల మందిరైతులకు రుణమాఫీ అయ్యేదని ఈ సందర్భంగా అన్నారు. గత ప్రభుత్వము వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా ఆదుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే నష్టపోయిన రైతులను ప్రభుత్వం గుర్తించి రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేసిందని అన్నారు. సన్న రకం వడ్లకు బోనస్ ప్రకటించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని ఈ సందర్భంగా అన్నారు గ్రామక్య సంఘాల ద్వారా మహిళలకు ఉపాధి కల్పిస్తుందని వడ్డీ లేని రుణాలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము మహిళలకు అందించి కోటీశ్వరులను చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాళ్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రతుకు దేరువు కోసమని దుబాయ్లో ఇక్కట్లు

## - ఏజెంట్ చేతిలో మోసపోయిన ఎండపల్లి వాసి

**సూర్య ఎండపల్లి**



బతుకుదెరువు కోసమని ఇటీవల మంతెన కిరణ్ ఆరు నెలల క్రితం దుబాయ్ వెళ్ళాడు. ఏజెంట్ చెప్పినట్టుదుబాయ్ చేరుకుని కంపెనీలో చేరి పని కుదిరిన తర్వాత తామంతా ఏజెంట్ చేతిలో మోసపోయామని తెలిసింది. దుబాయ్ కి వెళ్ళిన వెంటనే పాస్ పోర్ట్ గుర్తింపు కార్డులు కంపనీ వాడు తీసుకున్నాడు రక రకాలుగా ఇబ్బంది పెట్టారు. దీంతో వీరు ఏజెంట్ మాటలు నమ్మి కంపెనీ వదిలేసి బయటకు వచ్చాను. ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన మంతెన కిరణ్, దుబాయిలో ఏజెంట్ చేతిలో మోసపోయి, దుబాయిలో చాలా ఇబ్బందులు పడుతున్నాను. వారి నుంచి తప్పించుకొని రహస్యంగా ఓ పైపుల కంపెనీలో దాక్కొని అక్కడి నుంచి వీడియో కాల్ ద్వారా మీకు సమాచారం అందిస్తున్నాము. దయచేసి సీఎం రేవంత్ రెడ్డి, చొరవ తీసుకొని తమ ప్రాణాలను కాపాడి భారత్ కు రప్పించాలని, మంథని కిరణ్ వేడుకుంటూ, వీడియో కాల్ మండలంలో కలకలం రేపింది. వారి కుటుంబ సభ్యులు తిరిగి భారత్ రప్పించాలని వేడుకుంటున్నారు.



# శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తిన అధికారులు

## - దిగువకు రెండు లక్షల క్యూసెక్కుల నీరు!

**సూర్య-గోదావరిఖని:**

ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇక్కడి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో ఇరిగేషన్ శాఖ అధికారులు 20 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. కడెం జలాశయం గేట్లు ఎత్తి గోదావరిలోకి నీటిని వదులుతుండడంతో పాటు పరివాహక ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో... 20గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టు 20 గేట్ల ద్వారా 80,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కడెం ప్రాజెక్టు ద్వారా 1,61,135 క్యూసెక్కులు, గోదావరి ఎగువ ప్రాంతం నుంచి 54,366 క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. శనివారం సాయంత్రం ఆరు గంటలకు ఎల్లంపల్లి జలాశయంలో 20.175 టీఎంసీలకు గాను 17.7303 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 148 మీటర్లు కాగా ప్రస్తుతం 147.12 మీటర్లకు చేరింది. మొత్తం ఇన్ ఫ్లో 2,15,501 క్యూసెక్కులు ఉండగా.. అవుట్ ఫ్లో 80,000 క్యూసెక్కులు ఉంది. హైదరాబాద్ మెట్రో వాటర్ స్కీంకు 228 క్యూసెక్కుల, ఎన్టీపీసీ కి121 క్యూసెక్కులు, నంది పంప్ హౌస్ కు 53,800 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు. కాగా శ్రీపాద ప్రాజెక్టు పరిసర ప్రాంత ప్రజలు, మత్స్యకారులకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. సాయంత్రం 6 గంటల వరకు 80 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతుండగా రాత్రి వరకు రెండు లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలే అవకాశాలు ఉన్నాయని సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు.

# వర్షపు నీరు నిల్వకుండా చూడాలి

## - రానున్న 2 రోజులు అప్రమత్తంగా ఉండాలి

## - కలెక్టర్ పమేలా సత్పతి

## - నగరంలో పలు ప్రాంతాలు పరిశీలన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా రోడ్లపై, ఖాళీ స్థలాల వద్ద వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల సూచన నేపథ్యంలో రానున్న రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. వరద నీరు నిలిచే అవకాశం ఉన్న జిల్లాకేంద్రంలోని కట్టరాంపూర్ పరిధిలోని గౌతమినగర్, అలుగునూర్ చౌరస్తాలను శనివారం నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఎఫ్ (డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) సిబ్బందితో కలిసి పరిశీలించారు. గౌతమినగర్ లో డ్రైనేజీ లేక రోడ్డుపై, ఖాళీ స్థలాల్లో వరద చేరుతుంది. దీంతో భూముల యజమానులు అభ్యంతరం తెలుపగా.. ప్రజలకు , వాహనదారులకు ఇబ్బంది లేకుండా వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.వర్షాల వేళ నిత్యం అప్రమత్తంగా ఉంటూ.. నాలాలు శుభ్రం చేసి రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలని పేర్కొన్నారు.మునిసిపల్, రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, విద్యుత్, పంచాయతీరాజ్ ఇరిగేషన్ శాఖ అధికారులు రానున్న రెండు రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమన్వయంతో వర్షాల వల్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.వారి వెంట మున్సిపల్ డీఈ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్, డీఆర్ఎఫ్ సిబ్బంది రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.



# గుజ్జుల నాయకత్వంలో పెద్దపల్లిని కైవసం చేసుకుంటాం

## - ఘనంగా మాజీ ఎమ్మెల్యే రామక్రిష్ణారెడ్డి జన్మదినం..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి నాయకత్వంలో పెద్దపల్లిలో కమలం జెండా ఎగురవేస్తామని బిజెపి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. శనివారం గుజ్జుల 66వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన నివాసంలో కార్యకర్తలు, అభిమాను వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా భారీపూలమాలతో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ, నిజాయతి, నిబద్ధత, క్రమశిక్షణ గల బిజెపి పార్టీలో పనిచేయడం గొప్ప అనుభూతిని ఇచ్చిందన్నారు. అందుకు తగ్గట్టే ఏమీ ఆశించకుండా నిస్వార్థంగా దేశంకోసం ధర్మంకోసం పనిచేసే కార్యకర్తలతో



కలిసి పనిచేయడానికి మించి ఇంకేమీ ఆశించగలమని అభిప్రాయం వ్యక్తం చేశారు. తనపట్ల నాయకులు కార్యకర్తలు, అభిమానులు చూపిస్తున్న ప్రేమకు నిజంగా పేర్కొంటూ ఉద్వేగానికి లోనయ్యారు. రాబోయే ఎన్నికల్లో కార్యకర్తల గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మరోసారి ప్రకటించారు. అంతకుము ందు కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ గుజ్జుల కట్ చేశారు. జెండా చౌరస్తాలో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల సంధ్యారాణి, పల్లె సదానందం, పర్శ సమ్మన్న, వెళ్ళంపల్లి శ్రీనివాసరావు, జంగా చక్రధర్ రెడ్డి, అక్కెపల్లి క్రాంతి కుమార్, బెజ్జికి దిలీప్ కుమార్, ఎండి ఫహీం, చాతరాజు నరేష్, రాజం కొమురయ్య, మౌటం నర్సింగం, చాతరాజు రమేష్, బండ కరుణాకర్, అమిరిశెట్టి రమేష్, తూడి రవీందర్, అడిచర్ల స్వతంత్ర్య కుమార్, మోర మనోహర్, మేరుగు రవీందర్, ఊషణ అన్వేష్, కాసనగొట్టు విజయ్, ముస్త్యాల సంతోష్, వేల్పుల లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## కళాభారతిలో సకలకళల సాంస్కృతిక కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన "అనంతారం" చిన్నారుల భజన భక్త బృందం.

**సూర్య.ఇల్లంతకుంట**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కళా భారతి లో సకల కళల సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో ప్రవీణ్ సల్వాజి మ్యూజికల్ గ్రూప్ సంయుక్త నిర్వహణలో ఘనంగా శ్రీ క్రిష్ణ ష్టమి వేడుకల్లో మండలం లోని ఆనంతారం గ్రామ చిన్నారుల రాధాకృష్ణ భజన బృందం పాల్గొని తమ ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో నిలిచారు. పలువురు గ్రామస్థులు అభినందనలు తెలిపారు. సకల కళల సాంస్కృతిక సంఘం వారు ప్రత్యేకంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ భజన బృందం సభ్యులు వికృతి రవీందర్, గరిగే లక్ష్మణ్,అక్కెం ఎల్లయ్య,కుమ్మరవేణి సత్యనారాయణ, మహిళా మూర్తులు, కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఆవు దూడ కు బారసాల నిర్వహించిన - దంపతులు తార నర్సయ్య

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రం చెందిన సుంకపాక తార నరసయ్యలకు ఆవు 21 రోజుల క్రితం దూడకు జన్మనివ్వగా శనివారం దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా బారసాల నిర్వహించారు. అలాగే కృష్ణాష్టమి పురస్కరించుకొని వారి మనవలు మనవరాళ్ళు కృష్ణుడు గోపికమ్మ వేషాలు వేసి కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణాష్టమి రోజు తమ ఆవు దూడ లకు బారసాల చేయడం సంతోషంగా ఉంది అన్నారు. ఇంట్లోనే సభ్యునిగా భావించి దూడకు బారసాల చేయడం కుటుంబ సభ్యులతో కృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం మరువలేని రోజు అని అన్నారు.

## బొగ్గు నాణ్యత కు ప్రాధాన్యత ఇవ్వాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**





సింగరేణి సంస్థలో బొగ్గు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) %ు% చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్నజాదవ్(ఐఆర్ టిఎస్) అన్నారు. మణుగూరు ఏరియాలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) %ు% చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్నజాదవ్(ఐఆర్ టిఎస్)పర్యటించారు. మణుగూరు జిఎం దుర్గం రామచందర్, ఇతర అధికారులు ఈడీ వెంకన్న జాదవ్ కి పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానించారు. ఉపరితల గని ప్రాంతాన్ని సందర్శించి, మైనింగ్ కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించి, మెరుగుదలకు అవసరమైన సూచనలు అందించారు. అనంతరం జీఎం కార్యాలయంలో అధికారులు, శాఖాధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బొగ్గు రవాణా, ఉత్పత్తి లక్ష్యాల సాధనపై కీలక సూచనలు చేశారు. వర్షాకాలం దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడంతో పాటు, బొగ్గు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.

## ఇల్లంతకుంట శ్రీవాణి హై స్కూల్లో రోజు గడిచిన దించని జాతీయ జెండా.

### - ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు.

**5 సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ వాణి హై స్కూల్ లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం లో జాతీయ పతాకం ఆవిష్కరించి 24 గంటలు గడిచిన దించకపోవడం వల్ల ప్రజలు మండిపడ్డారు. శనివారం ఆగస్టు 16 న ఉదయం 8 గంటలకు కూడా ఇంకా జెండాను దించకపోవడంపై వారి నిర్లక్ష్యం పై పౌరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కృష్ణాష్టమి సందర్భంగా సెలవు దినం కావడంతో ఎవరూ చూస్తారు లే, అనే ధోరణి లో వున్న ఆ స్కూల్ వారిని ప్రశ్నించగా అహంకారంతో వారిని సైతం బెదిరించినట్లు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. జాతీయ జెండాకు అవమానం కల్గించి, కనీసం ఎప్పుడూదించాలి అనే అవగాహన లేని ఈ ప్రైవేట్ పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోని, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.విద్యా బుద్ధులు నేర్పే పాఠశాలలే ఇలా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎలా అంటూ మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.స్కూల్ పై సంబంధిత శాఖ, జిల్లాకలెక్టర్ లకు సోమవారం ప్రభుత్వం నిర్వహించే ప్రజవాణి లో పిర్యాదు చేయనున్నట్లు జిల్లా, మండల విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.

## ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం

### - టీపీసీసీ డెలిగేట్ మెంబర్ సుజిత్ రావు..

### - సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ.

**సూర్య మెట్‌పల్లి:-**



ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని. టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధికి సంబంధించిన 8 లక్షల10 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కో ఆర్డినేటర్ కూన రాకేష్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం,మల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రాజు,ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,కల్లెడ గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఎండి జాఫర్, సింగరపు అశోక్,సుదర్శన్,మిట్టపల్లి మహేష్,ఇప్పపెల్లి గణేష్,బద్దం అంజిరెడ్డి,మొగిలి రాజేందర్,గోపిడి నరేష్ ,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,మజ్జు,శ్రీలోక్,సమీర్ సర్కార్,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరమార్శ

**సూర్య.ఇల్లంతకుంట**



మండలం గొల్ల పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సొల్లు శేఖర్ తల్లి మృతి చెందింది.ఆ కుటుంబాన్ని పరమార్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మాజీ ఎంపిపి వూట్కూరి వెంకటరమణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు మామిడి సంజీవ్, అమరేందర్ రెడ్డి,ఎలుక రామస్వామి,చిట్టి ప్రదీప్ రెడ్డి, ఎండి ఉస్మాన్, తిప్పారపు శ్రీనివాస్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాజ్పేయి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు

**సూర్య బోయినపల్లి**



మాజీ ప్రధాని భారత రత్న వాజ్పేయి వర్ధంతి సందర్భంగా బోయిన్పల్లి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించరు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ బిజెపి మొదటి ప్రధాని భారతరత్న వాజ్పేయి పార్టీకి చేసిన సేవలను, దేశానికి చేసిన సేవలను కొనియాడారు, వారి నాయకత్వంలో దేశము అభివృద్ధి పథంలో దూసుకెల్లడం జరిగింది అన్నారు .బిజెపి మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, రేండ్ల మహేందర్, గంగిపల్లి స్వామి కుమార్ భూత్ అధ్యక్షులు తడక రామానుజం రజనీకాంత్, చింతల కోటి తిరుపతి, నరసయ్య పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో వుండాలని చెప్పిన పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు

### - మండల యువజన సంఘాల అధ్యక్షులు బెంద్రం తిరుపతి

**సూర్య.ఇల్లంతకుంట**



భారీ వర్షాలు వున్నాయని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వర్షాలతో ప్రజలకీ ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా అధికారులు అందు బాటులో వుండాలని ఆదేశాలు వున్నప్పటికి పట్టించుకోకుండా నిర్లక్ష్యంతో వ్యవహారిస్తున్న పంచాయతీ అధికారులపై జిల్లా కలెక్టర్ వేంటనే చర్యలు తీసుకువాలని మండల యువజన సంఘాల అధ్యక్షులు బెంద్రం తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని



తిప్పాపూర్ గ్రామంలో బెజ్జంకి బాబు కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి ఇల్లు కూలింది.పెను ప్రమాదం జరిగిన పట్టించుకోకుండా, నిత్యావసర సరుకులు తడిసి పోయి ఇంటి ముందు బాధపడ్తున్న కుటుంబ సభ్యులుకు కనీసం వసతి కూడా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.వెంటనే ఆ కుటుంబానికి వసతి, సరుకులు నష్ట పరిహారం అందించాలని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశాడు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం...

### - విజ్ఞాన విద్యాలయం 2008-09 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో విజ్ఞాన విద్యాలయం హై స్కూల్ 2008-09 పదో తరగతి బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆనాటి విద్యార్థులంతా ఒకే చోట కలిసి జరిగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు.



# ప్రజా సమస్యలపై ఉద్యమిస్తాం

## - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాళ్ల భూమేశ్వర్

**సూర్య జగిత్యాల అర్బన్**

ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని 2 వ సారి ఏకగ్రీవంగాఎన్నికైన జగిత్యాల జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి ఇరుగురాళ భూమేశ్వర్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం కీచులాటపల్లి గ్రామానికి చెందిన భూమేశ్వర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎ ఐ ఎస్ ఎస్ ఉద్యమంలో పనిచేసి 2 సార్లు ఎ ఐ ఎస్ ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. అలాగే విద్యార్థి సంఘం నుండి ఎ ఐ వై ఎస్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడి గా 2 సార్లు పనిచేశారు. ఉమ్మడి జిల్లాలో విద్యార్థి సంఘం లో పనిచేసి విద్యార్థుల సమస్యలపై, యువజన సంఘం లో యువకుల హక్కుల కోసం ఉద్యమించారు. ఎ ఐ టి యు సి జిల్లా నాయకునిగా కార్మికుల పక్షాన అనేక ఉద్యమాలు నిర్వహించారు. కార్మికులకు అండగా నిలిచి వారికి మనో ధైర్యాన్ని కల్పించడం,



దానితోపాటే నూతన జిల్లాలు ఏర్పాటు చేయడం మూలంగా సొంత జగిత్యాల జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తు పార్టీలో జిల్లా సహాయ కార్యదర్శి గా 2 వ సారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బడుగు బలహీన వర్గాల ప్రజలు కోసం ఉద్యమిస్తామని నా పైనా నమ్మిక వుంచి 2 వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టీ నాయకులకు భూమేశ్వర్ ధన్యవాదాలు తెలిపారు.నా ఎన్నిక కోసం కృచిచేసిన పార్టీ అగ్రనాయకత్వం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులుమాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కలవేని శంకర్ లకు పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి శనిగారపు ప్రవీణ్, మండల సహాయ కార్యదర్శులు రాచర్ల సురేష్, గుడ్ల శ్రీనివాస్, మండల నాయకులు దీకొండ రవికుమార్ చిగిరి రాజకుమార్, సిపెల్లి బాబు, రాజేశం, లింగంపల్లి కొమురయ్య, గంగా నాయక్, బొమ్మన శంకర్, మల్యాల అంజయ్య, కోలాపురి హనుమంత్, మచ్చ అంజయ్య, మల్లారపు నరసయ్య, సుంకే ప్రకాష్ లు హర్షం వ్యక్తం చేశారు.

## ఉద్యోగులు సమయపాలన పాటించాలి

### - జీఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. సంస్థ చైర్మన్ %ఎ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలారాం ఆదేశాల మేరకు ఈ నెల 12 వ తేదీ నుండి 16వ తేదీ వరకు మల్టీ డిపార్మెంట్ టీం సభ్యులు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఆర్జీ-2 జీఎం కార్యాలయంలో మల్టీ డిపార్మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జీఎం బండి వెంకటయ్య హాజరై మాట్లాడారు. 2025-26 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత మరియు బొగ్గు రవాణా, కంపెనీ లక్ష్యాలు, భూగర్భ గనుల యంత్రాల వినియోగం, ఉపరితల గనుల భారీ యంత్రాల వినియోగం, సింగరేణి సంస్థ లో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు మరియు ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలి? తదితర అంశాలపై మల్టీ డిపార్మెంట్ టీం సభ్యులు ఉద్యోగుల నుండి వారి అభిప్రాయాలు, సూచనలు సలహాలు తీసుకున్నారు. గనులలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం, కంపెనీ ఇతర కార్యక్రమాలు తదితర విషయాలను చూడాల్సిన బాధ్యత జీఎం కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల పై ఉంటుందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. విధులకు సమయాభావం లేకుండా హాజరై సంస్థ పురోభివృద్ధి లో పాటుపడాలని వారు అన్నారు. ఈ సమావేశంలో మల్టీ డిపార్మెంట్ టీం సభ్యులు ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహ్రా, డిజిఎం (పర్సనల్) %ఎ% అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు, డిజిఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఎస్ఓటు జీఎం ఏ.రాముడు, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పర్చేజ్ ఎస్ఇ పండరినాథ్, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, జీఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ మహేందర్, జీఎం ఆఫీస్ లో పనిచేస్తున్న ఉద్యోగులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

### - సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని సింగరేణి సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం లో బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పాఠశాల, వసతి గృహాన్ని సింగరేణి సంస్థ చైర్మన్ %ఎ% మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ సందర్శించారు. సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా పాఠశాల భవనాన్ని విస్తరించి, అదనపు గదులను సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుకుంటేనే జీవితానికి వెలుగుంటుందని, కష్టపడి చదవాలని, ఉన్నత లక్ష్యాలు సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థులతో మమేకమై వారి ఆశయాలు, భవిష్యత్ లక్ష్యాల గురించి ఆరా తీశారు. బంజారా సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ సందర్భంలో ఇల్లందు ఏరియా జీఎం వీసం కృష్ణయ్య, డిజిఎం అజ్మీర తుకారాం తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓసీపీ-1 బేస్ వర్క్ షాప్ లో మల్టీ డిపార్మెంట్ కమిటీ సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని బేస్ వర్క్ షాప్ లో మల్టీ డిపార్మెంటల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కమిటీ చైర్మన్, ఆర్జీ-3 ఎస్వోటు జీఎం రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2025-26 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత మరియు బొగ్గు రవాణా, కంపెనీ లక్ష్యాలు, భూగర్భ గనుల యంత్రాల వినియోగం, ఉపరితల గనుల భారీ యంత్రాల వినియోగం, సింగరేణి సంస్థ లో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు మరియు ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలి? తదితర అంశాలపై మల్టీ డిపార్మెంట్ టీం సభ్యులు ఉద్యోగుల నుండి వారి అభిప్రాయాలు, సూచనలు సలహాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, ఏజీఎం (ఈఅండ్ఎం) వైవి శేఖర్ బాబు, పర్సనల్ హెచ్ఓడి సుదర్శన్, ఐఈడీ డిజిఎం చంద్ర శేఖర్, ఏవో విక్రమ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, ఓసీపీ-1 మేనేజర్ రావుల పాపయ్య, సీనియర్ పిఓ సాయి స్వరూప్, యూనియన్ నాయకులు నక్క రమేష్, గంధం శ్రీనివాస్, జక్కుల దామోదర్ రావు, పంజాల వెంకటేశ్వర్లు, అన్ని విభాగాల అధిపతులు, అధికారులు, సూపర్వైజర్లు,బేస్ వర్క్ షాప్, సిహెచ్ పి, ఎస్ అండ్ డి కార్మికులు, మహిళా కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## అధికారులకు పి.ఆర్.పి చెల్లింపుపై ఏఐటీయూసీ యూనియన్ మద్దతు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణిలో ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ కీలకంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న అధికారులకు పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ (%పిఆర్పి%) చెల్లించకపోవడం దురదృష్టకరమని ఏఐటీయూసీ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు కే. వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి సింగరేణి సొమ్మును ధారాదత్తం చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఎవరికో సంబంధం లేని వ్యక్తులకు సంస్థ సొమ్మును అప్పనంగా ఇస్తూ, సంస్థ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న అధికారులకు రావలసిన పి.ఆర్.పి విషయంలో నిర్లక్ష్యం వహించడం ఎంత మాత్రం కరెక్ట్ కాదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులకు రావలసిన పి.ఆర్.పి ని చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సింగరేణి సంస్థలో కార్మికుల సమస్యలతో పాటు అధికారుల సమస్యలను కూడా జోడించి అన్ని సంఘాలను కలుపుకొని సింగరేణిలో భారీ ఉద్యమానికి తెర తీస్తామని హెచ్చరించారు.

## బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం

### - ధర్మపురి తహసిల్దార్ ఏరుకొండ శ్రీనివాస్

### - తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 16,500/-

**సూర్య ధర్మపురి:**



భారీ వర్షాల నేపథ్యంలో ధర్మపురి మున్సిపల్ పరిధిలోని బోయవాడలో ఇల్లు కూలిన బాధితులకు ప్రకృతి విపత్తుల క్రింద శనివారం తక్షణ ఆర్థిక సహాయాన్ని ధర్మపురి తహసిల్దార్ ఏరుకొండ శ్రీనివాస్ అందజేశారు. వాతావరణ శాఖ సూచన మేరకు భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రజా రక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాగులు, నది, కాజ్ వేల వద్ద ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ సమన్వయంతో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పోలీస్, పంచాయతీ శాఖల సమన్వయంతో రక్షణ, పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ధర్మపురి మున్సిపల్ పరిధిలోని బోయవాడకు చెందిన సాయిని అనసూర్యకు సంబంధించిన ఇల్లు కూలిపోవడంతో ప్రకృతి విపత్తుల క్రింద రూ. 16500/- తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు ఉన్నారు.

## విశ్వశాంతి పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణం లోని విశ్వ శాంతి పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. చిన్నారులు కృష్ణుడు,గోపికల వేషధారణలో అద్భుతంగా అలరించగా,వారి విన్యాసాలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. పాఠశాల ప్రాంగణం పూలదండలు, రంగురంగుల బెలూన్లు,ఆకర్షణీయమైన అలంకరణలతో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఉట్టికొట్టే విధానం వేడుకల్లో ముఖ్య ఆకర్షణగా నిలిచింది. కృష్ణవేషంలో ఉన్న చిన్నారులు కీర్తనలు పాడుకుంటూ,ఆనందోత్సాహాలతో ఉట్టి పగులగొట్టారు.ఆ క్షణం చప్పట్లు,హర్షధ్వానాలతో మారుమోగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ,మన సంప్రదాయ పండుగలు పిల్లలో ఆధ్యాత్మిక భావనను,సాంస్కృతిక అవగాహనను పెంపొందిస్తాయి.కృష్ణుడి బాలలీలలు ధర్మం, న్యాయం, ధైర్యానికి ప్రతీకలు. ఆ విలువలను చిన్నారులు ఆచరణలోకి తీసుకెళ్లేలా చేయడమే మా ఉద్దేశ్యం అన్నారు.వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ మచ్చ లలిత,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు విస్తృతంగా పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

## బీజేపీ అధ్వర్యంలో ఘనంగా వాజ్ పెయి వర్ధంతి

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో శనివారం భారత మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్పేయి వర్ధంతిని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అధ్వర్యం లో వాజ్ పెయి చిత్ర పటంకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ రెండు ఎంపీల తోటి ప్రారంభమైన జై త్రయాత్రను ముందుండినడిపిన మహనీయుడు అని కొనియాడారు. 400 సీట్ల జైత్ర యాత్రలో కొనసాగడానికి బాటలు వేసిన మహనీయుడు అని, తెలియజేశారు. అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ అఖండ భారతం నేడు అన్ని దేశాలతో పోటీపడుతూ మోదీ నేతృత్వంలో ముందుకు పోవడానికి ఎంతో కృషి చేసిన మహనీయుడు, గొప్ప రాజకీయవేత్త అటల్ బీహార్ వాజ్పేయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్, వాసు, మల్లేశం యాదవ్, బచ్చు వంశీ, రేగుల శ్రీకాంత్, బిల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్పూర్ రజక సంఘం నూతన కమిటీ ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రం లోని రజక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు జంగపల్లి కనకయ్య, అధ్యక్షుడు జంగపల్లి వెంకటేశం, ఉపాధ్యక్షులుగా జంగపల్లి ఎల్లయ్య, కోశాధికారి జంగపల్లి రవి చిన్న, కార్యవర్గ సభ్యులుగా బొడ్డుపల్లి సదయ్య, జంగపల్లి నాగరాజు, నల్లూరి శంకర్, తోటపల్లి కొమురయ్య, జంగపల్లి నాగరాజు, జంగపల్లి శ్రీనివాస్, జంగపల్లి శంకర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# 66 శాఖలతో అభివృద్ధి పథంలో గాయత్రి బ్యాంకు

## - బ్యాంకు ఉపాధ్యక్షులు సోమిశెట్టి రవికుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రూ.3428.46 కోట్ల వ్యాపారంతో 66 శాఖలతో అభివృద్ధి పథంలో గాయత్రి బ్యాంకు ఉందని బ్యాంకు ఉపాధ్యక్షులు సోమిశెట్టి రవికుమార్ అన్నారు. శనివారం జరిగిన ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు స్థాపించిన 25 సంవత్సరాల కాలంలో, 7 లక్షల 88 వేల మంది వినియోగదారులను కలిగి 3428.46 కోట్ల వ్యాపారాన్ని కలిగి మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకుగా అవతరించిందని, ఇట్టి అభివృద్ధికి కారణమైన బ్యాంకు ఖాతాదారులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 201 బ్యాంకింగ్ కరెస్పాండెంట్స్ని నియమించి వినియోగదారుల చెంతకు బ్యాంకు సేవలను తీసుకొని వచ్చామని తెలియజేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ రూ.26 కోట్ల 07 లక్షల నికర లాభాన్ని నమోదు చేసుకొని స్టాటుటరీ ఆడిటర్లచే %ూ%క్లాస్ బ్యాంక్గా వర్గీకరించబడ్డామని తెలియజేశారు. ఈ ఆర్థిక సంవత్సరాంతానికి 4200 కోట్ల వ్యాపార లక్ష్యాన్ని, 1 లక్ష నూతన ఖాతాధారులను సేకరించే సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు. అంతే కాకుండా త్వరలో నూతనంగా 15 బ్రాంచీలు ప్రారంభించుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తద్వారా మొత్తం 81 బ్రాంచీల నెట్వర్కకి గాయత్రి బ్యాంకు చేరుకోబోతుందని




తెలియజేశారు. అలాగే మరిన్ని నూతన బ్యాంకింగ్ సేవలు అనగా డైరెక్ట్ ఆర్ టి జి ఎస్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి సేవలను అందుబాటులోకి తేనున్నామని తెలియజేశారు అనంతరం బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్ 31 మార్చ్ 2025 నాటికి ఆడిటెడ్ జమ-ఖర్చు, ఆస్థి-అప్పుల, లాభనష్టముల నివేదికలను సమర్పించారు. గడిచిన 25 సంవత్సరాల కాలంలో తమదైన శైలిలో వినియోగదారులకు అనుకూలమైన వేళలలో పారదర్శకమైన సత్వర సేవలందిస్తూ బ్యాంకు డిపాజిట్లలో 21.30% వృద్ధి సాధించి 1790 కోట్ల 37 లక్షల డిపాజిట్లను కలిగి ఉందని అలాగే ఋణాలలో 28.79% వృద్ధితో 1353 కోట్ల 32 లక్షల ఋణ నిలువ, 474 కోట్ల పెట్టుబడులను కలిగి, 26 కోట్ల 07 లక్షల నికర లాభాన్ని ఆర్జించి 146 కోట్ల నెట్వర్క్ కలిగి ఉన్నామని తెలియజేశారు.బ్యాంకు ఖాతాదారుల సేవే లక్ష్యంగా సేవలను అందిస్తున్నామని తెలియజేశారు. ఇప్పటివరకు 201 బ్యాంకింగ్ కరెస్పాండెంట్ లను నియమించామని, త్వరలో మరిన్ని గ్రామాలకు బి.సి సేవలను విస్తరింపజేస్తామని తెలియజేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 108 ఆన్సైట్ ఏటిఎంల ద్వారా రూ 1287.71 కోట్ల ఏటిఎం లావాదేవీలను, 445.36 లక్షల సంఖ్యలో యు.పి.ఐ లావాదేవీలను నమోదు చేశామని తెలియజేశారు. తమ వంతు సామాజిక బాధ్యతగా బ్యాంకు యందు సేవింగ్ ఖాతాపై 1 లక్ష రూపాయల ప్రమాద భీమా సౌకర్యాన్ని అందించడం జరుగుతుందని ఇట్టి స్కీమ్ ద్వారా ఇప్పటి వరకు ప్రమాదవశాత్తు మరణించిన 566 మంది ఖాతాదారుల కుటుంబాలకు 1 లక్ష రూపాయల చొప్పున అందించి వారి కుటుంబాలకు ఆసరాగా నిలవడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాదారులైన కొలపాక దినేష్, నాగుల భరత్ యొక్క కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 1 లక్ష రూపాయల చొప్పున ప్రమాద భీమా చెక్కులను అందించారు. ఇట్టి కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టరైన బి.మల్లేశం, జె.ప్రసాద్, ఆర్. సాంబమూర్తి, వాసాల శ్రీనివాస్, జె.రాజమురళి, ఆర్. సతీష్, బి. కరుణ శ్రీ, బి. పద్మజ, బి. విజయ్, గెల్లి దయాకర్, ఎస్. సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.



# చైతన్యపురి కాలనీలో డ్రైనేజీలు నిర్మించాలి

## - బిజెపి పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్

**సూర్య మంథని**

మంథని మునిసిపల్ పరిధిలోని చైతన్యపురి కాలనీలో డ్రైనేజీలను నిర్మించాలని బిజెపి పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు లు అధికారులను డిమాండ్ చేశారు. చైతన్యపురి కాలనీని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సందర్శించి ప్రజలతో మమేకమై అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ కాలనీలో 90 శాతం ఇండ్లకు డ్రైనేజీ వ్యవస్థ లేదని వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికే మురికి నీరు రోడ్లపైన ప్రవహిస్తున్నటువంటి దృశ్యాలు అడుగడుగునా కనిపిస్తున్నాయన్నారు. ప్రతి ఇంటి చుట్టూ చెరువులను తలపించేలా నీళ్లు చేరి దోమలతో, ఈగలతో, పిచ్చి చెట్లతో అత్యంత దారుణంగా పరిస్థితులు అక్కడ నెలకొన్నాయని, ప్రజానీకం విష జ్వరాల పాలవుతున్నారని,స్కూల్ పిల్లలు సైతం ఈ మురికి నీరు ప్రవహిస్తున్న రోడ్డుపై నుండి స్కూళ్లకు వెళ్తున్నారని,ఇంత దారుణ పరిస్థితులు ఉన్నా ఏ నాయకుడు గాని ఏ అధికారి గాని వీళ్ళ సమస్యను తీర్చడం లేదని అన్నారు. మిగతా వార్డుల మాదిరిగా సెంట్రల్ డ్రైనేజీ సిస్టంను ఏర్పాటు చేసి ఈ కాలనీ ప్రజల సమస్యను పరిష్కరించాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. బిజెపి నాయకులు ఈసంపల్లి కొమురయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంథని పట్టణ బిజెపి అధ్యక్షులు సబ్బని సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ పట్టణ కార్యదర్శి పార్వతీ విష్ణు మరియు స్థానిక చైతన్యపురి కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణ కోర్సులు దూర విద్యలో నిషేధం పై పునరాలోచన చేయాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఆరోగ్య సంరక్షణ కోర్సులు దూర విద్య లో నిషేధం పై పునరాలోచన చేయాలి అని డా. బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యుడు డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి శని వారం రోజున విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అట్ల మాట్లాడుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ 592వ సమావేశంలో, నేషనల్ కమిషన్ ఫర్ అలైడ్ మరియు హెల్త్ కేర్ ప్రొఫెషన్ చట్టం 2021 పరిధిలో ఉన్న హెల్త్కేర్ మరియు అలైడ్ సబ్జెక్టు లను ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ లేదా ఆన్లైన్ మోడ్ ద్వారా అందించరాదని నిర్ణయించి జూలై, ఆగస్టు 2025 అకడమిక్ సెషన్ నుండి అమలులోకి వస్తుందని సైకాలజీ, మైక్రోబయాలజీ, ఫుడ్ అండ్ న్యూట్రిషన్ సైన్స్, బయోటెక్నాలజీ, క్లినికల్ న్యూట్రిషన్ %డ% డైటెటిక్స్ వంటి కోర్సులు ఇకపై ఓపెన్ డిస్టెన్స్ లర్నింగ్ లేదా ఆన్లైన్లో అనుమతించబడవు అని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకున్న నిర్ణయం పై పునరాలోచన చేయాలని కోరారు. అకడమిక్ ప్రొఫెషనల్ నాణ్యతను కాపాడే ఉద్దేశం సరైనదే. కానీ పూర్తిగా నిషేధించడం వల్ల ఉద్యోగులు, గ్రామీణ ప్రాంత విద్యార్థులు, రెగ్యులర్ క్లాసులకు హాజరుకాలేని వారు తీవ్రంగా నష్టపోతారు. పూర్తిగా నిషేధించటం నకు బదులుగా హైబ్రిడ్ లెర్నింగ్ థియరీని ఆన్లైన్లో, ప్రాక్టికల్ ట్రైనింగ్ను ప్రత్యక్షంగానే తప్పనిసరిగా నిర్వహించడం, కఠినమైన గుర్తింపు ప్రమాణాలు తగిన సౌకర్యాలు, గుర్తింపు పొందిన సంస్థలకు మాత్రమే అనుమతి, ప్రొఫెషనల్ ప్రాక్టీస్కి ముందు విద్యార్థుల నైపుణ్యాలను నిర్ధారించేలా పరిగణించాలి. ఈ సందర్భంగా డా. అట్ల యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ని విద్యార్థులు, అధ్యాపకులు, అకడమిక్ నిపుణులు సంబంధిత వర్గాలతో విస్తృతంగా చర్చించిన తర్వాతనే అమలు చేయాలని కోరారు.

# నిధులు మంజూరు చేయించిన ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామనికి చెందిన(సిడిపి) 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సైడ్ కాలువ నిర్మాణం కోసం ప్రోసిడింగు రావడం జరిగింది. ఆ పని చేసిన గ్రామస్తుడు కల్లెపు సదశివా రెడ్డి పనిని సకాలంలో పూర్తి చేసి బిల్ కోసం వివిధ పార్టీల నాయకులు వద్దకు వెళ్లగా వారు స్పందించ లేదు. కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ని కలసి ఈ విషయాన్ని మామిడా లపల్లి కాంగ్రెస్ నాయకులు కంకణాల జగదీశ్వర్ రెడ్డి ద్వారా వివరించగా దానికి ఆయన సానుకూలంగా స్పందించి పార్టీ లకు అతీతంగా సదశివా రెడ్డి కి ఈనెల 13న రూ. 4,82,881 నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరు చేయించిన ప్రణవ్ బాబును శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# వర్షంలో అత్యవసరం అయితేనే బయటకు రావాలి

## - బిఆర్ఎస్ నాయకులు

**సూర్య మెట్పల్లి:-**

రెండు రోజుల పాటు అత్యధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రాకూడదని బిఆర్ఎస్ నాయకులు ప్రజలను కోరారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు శనివారం వర్షాలు కురుస్తున్నందున పట్టణంలో పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షించారు. కూరగాయల మార్కెట్ ఏరియాలో విద్యుత్ పోల్ పడిపోవడంతో విద్యుత్ అధికారులకు తెలిపి మరమత్తులు చేయించారు. డ్రైనేజీ లో మురుగు నీరు నిలచి కాలనీలలో వరద రాకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే బిఆర్ఎస్ నాయకులకు తెలియజేస్తే సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర రావు, ఆకుల ప్రవీణ్, మోరపు తేజ,ఏనుగందుల శ్రీనివాస్, ఒజ్జెల శ్రీనివాస్,లక్ష్మణ్ మున్సిపల్ జవాన్ ముజీబ్ తదితరులున్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండ లం వల్బా పూర్ గ్రామంలో ఎట్టపు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలలో మల్కాజ్ గిరి ఎంపి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉట్టి కొట్టే సంబరాలు అంబరాన్ని అంటగా, చిన్నపిల్లలు శ్రీకృష్ణుని వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ మన భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవని, అటువంటి సంప్రదాయ పండుగలలో కృష్ణాష్టమి ఒకటని అన్నారు.

# రాజంపేటలో వీధి కుక్కల దాడి కలకలం

## - పట్టించుకొని అధికారులు పై అధికారులు వెంటనే స్పందించాలి

## - పలువురు ప్రజలు కోరుతున్నారు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రాజంపేట మండలంలో చోటుచేసుకున్న వీధి కుక్కల దాడి సంఘటన స్థానికులను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. నాలుగేళ్ల చిన్నారి ధనుంజయ్పై కుక్కలు దాడి చేసి తీవ్ర గాయాలు కలిగించాయి. ప్రస్తుతం చిన్నారి కామారెడ్డి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సంఘటన ఎలా జరిగింది? స్థానిక ప్రైవేట్ పాఠశాలలో ఎల్కేజీ చదువుతున్న ధనుంజయ్ గురువారం విరామ సమయంలో బయటకు వెళ్లగా కుక్కల గుంపు ఒక్కసారిగా దాడి చేసింది. చిన్నారి తప్పించుకోలేకపోవడంతో తలకు, చేతులకు, కాళ్లకు గాయాలయ్యాయి. ఉపాధ్యాయురాలు రక్షించడానికి ప్రయత్నించగా, ఆమెపైనా కుక్కలు దాడి చేయబోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తల్లిదండ్రుల ఆవేదన“మా బిడ్డ చదువుకుంటూ సంతోషంగా ఉండేవాడు. ఒక్కసారిగా ఇలాంటి ఘటన జరగడంతో కుటుంబం మానసికంగా కుంగిపోయింది. అధికారులు సమస్యపై చర్యలు తీసుకోవడం లేదు” అని తండ్రి గుర్రాల రమేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల ఆగ్రహం గ్రామస్తులు కుక్కల సమస్యపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. “ప్రతిరోజూ పిల్లలపై కుక్కలు వెంబడిస్తున్నాయి. నష్టం జరగకముందే చర్యలు తీసుకోవాలి” అని వారు డిమాండ్ చేస్తున్నారు. వైద్యుల సమాచారం వైద్యులు చిన్నారికి యాంటీ రేబిస్ ఇంజెక్షన్లు వేసి వైద్య పర్యవేక్షణలో ఉంచారు. తక్షణ చికిత్స అందించకపోతే ప్రమాదం పెరిగేదని వైద్యులు హెచ్చరించారు.నిపుణుల సూచనలుచెత్తను క్రమం తప్పకుండా తొలగించాలివీధి కుక్కలకు టీకాలు వేయాలిపంచాయతీలు, మున్సిపాలిటీలు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలి